మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

గురువారం 12 డిసెంబరు 2024 పేజీలు 8


# సైన్స్ తోనే మానవుని మనుగడ

- విద్యార్థుల మేధ శక్తికి ప్రదర్శన సైన్స్ ప్రదర్శనలు దోహదపడతాయి
- జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనను ప్రారంభించిన కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే
- నాగర్ కర్నూలు జిల్లాను దేశస్థాయిలో ఇనుమడింపజేయాలి
- నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్
- జిల్లా విద్యార్థులు దేశ ప్రతిష్టను పెంచేలా శాస్త్రవేత్తలుగా రూపొందాలి
- నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ రాజేష్ రెడ్డి




**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** సైన్స్ తోనే మానవుడి మనుగడ ముడిపడి ఉందని, విద్యార్థులు కొత్త ఆవిష్కరణలను రూపొందించి నాగర్ కర్నూలు జిల్లా ప్రతిష్టను దేశ స్థాయిలో ఇనుమడింపజేయాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ రాజేష్ రెడ్డి లు విద్యార్థులకు సూచించారు. జిల్లాస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శనలు 2024 కార్యక్రమాన్ని పురస్కరించుకుని బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన





కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, సభాధ్యక్షులుగా నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ రాజేష్ రెడ్డిలు పాల్గొన్నారు. మొదటగా విశ్వశాంతి హైస్కూల్ చారగొండ విద్యార్థులు సుస్వాగత గీతాన్ని ప్రదర్శించగా. కల్వకుర్తి కేజీబీవి, లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు నిర్వహిం చిన నృత్యాలు ఆకర్షణగా నిలిచాయి. అనంతరం జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని కలెక్టర్, ఎమ్మెల్యే, డీఈవో, ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ యావత్తు మానవ మనుగడ సైన్స్ తో ముడిపడి ఉందని, మానవునికి ఎదుగుదలకు సైన్సు అత్యంత కీలకమని కలెక్టర్ తెలిపారు. పూర్వపు రోజుల్లో రవాణా సౌకర్యానికి ఎంతో కష్ట నష్టాలు ఉండేవని, ప్రస్తుత కాలంలో ప్రపంచ దేశాలను చుట్టి వచ్చేలా అత్యాధునిక పద్ధతుల్లో రవాణా సౌకర్యాలు అభివృద్ధి చెందాయని అందుకు ప్రధాన కారణం సైన్స్ అని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించి సైన్స్ లో ప్రయోగాలు, నూతన ఆవిష్క రణలు రూపొందించే దిశగా ఎదగాలని సూచించారు. విద్యార్థి జీవితంలో సమయ ము ను సద్వినియోగం చేసుకున్న వాళ్లే విజేతలుగా "గా నిలుస్తారన్నారు. "విద్య తోపాటు, లోతైన పరిశోధ నలపై దృష్టి సారించాలని సూచించారు. విద్యార్థులు రూపొందించిన ఆవిష్కరణలు ఆలోచిం పజేసేవిగా ఉన్నాయని కొనియాడారు. విద్యార్థుల్లో దాగిఉన్న నైపుణ్యాన్ని వెలికితీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతా యన్నారు. విద్యార్థులు జిల్లా ప్రతిష్టను దేశస్థాయిలో రాణించేలా, జిల్లా నుండి భావిశాస్త్రవేత్తలుగా ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. కార్యక్రమాన్ని ఘనంగా ఏర్పాటుచేసిన జిల్లా విద్యాశా ఖాధికారి, విద్యాశాఖ సిబ్బందికి సైన్స్ ఉపాధ్యాయులకు కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. అన్ని పాఠశాలల విద్యార్థులు సైన్స్ ప్రదర్శనలను తిలకించేలా అధికారులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు.

● నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి వ్యక్తి మెదడు సైన్స్ తోనే అనుసంధానం



మిగతా 2లో

## మక్తల్ ఎమ్మెల్యేకు

# మంత్రిగిరి దక్కేనా?

- ముదిరాజ్‌లో చిగురిస్తున్న ఆశలు
- మంత్రి పదవి లేకుండానే ఏడాది పాలన పూర్తి
- అసెంబ్లీ సమావేశాల తర్వాత ఖాయం అంటున్న నేతలు



**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** వెనుకబడిన ప్రాంతమైన ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు రెండవ మంత్రి పదవి రావాల్సి ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది అయింది. మొదటి విడత మంత్రి వర్గంలో ఉమ్మడి జిల్లాలోని కొల్లాపూర్ ఎమ్మెల్యే మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావుకు చోటు లభించింది. ఆయనను రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖామంత్రిని చేశారు. ఆ తర్వాత పార్లమెంట్ ఎన్నికలు రావడం, సిఎం రేవంత్ రెడ్డి ఈ జిల్లా వాసి కావడంతో రెండువ మంత్రి పదవి ఇస్తాము అని మాట ఇవ్వడం జరిగింది. పార్లమెంట్ ఎన్నికల్లో బాగా పని చేయాలని సిఎం కోరారు. మంత్రి వర్గ కూర్పులో భాగంగా సమీకరణలు జరిగాయి. సమీకరణల్లో భాగంగా బిసిలకు ప్రాధన్యత ఇవ్వాలని డిమాండ్ రావడంతో ముఖ్యంగా ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన ఏకైక మక్తల్ ఎమ్మెల్యే వాకిట శ్రీహరిని మంత్రిని చేస్తాము అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వాగ్దానం చేశారు. ఈ మేరకు ముదిరాజ్ సంఘం నాయకులు, బిసి సంఘాల నాయకులు కూడా సిఎంకు వినతి పత్రాలు అందజేశారు. చూస్తూ చూస్తూ కాంగ్రెస్ పాలన ఏడాది పూర్తి

మిగతా 2లో

# ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

## - జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా అర్హులైన పేదలకు ఇళ్ల లబ్ధి చేకూర్చేందుకు సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఇటిక్యాల మండలంలోని కొండేర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే మొబైల్ యాప్ ప్రక్రియను అదనపు కలెక్టర్ నర్సింగరావుతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తు లలో భాగంగా ఇందిరమ్మ ఇల్లు పథకానికి ఎవరైతే దరఖాస్తు చేసుకున్నారో వారి వివరాల సేకరణను మొబైల్ యాప్ లో పొందుపరచడానికి ఈ సర్వే నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను ఆన్ లైన్ ద్వారా సంబంధిత యాప్ లో నమోదు చేస్తున్న తీరును కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. దరఖాస్తుదారుల ఇళ్లను సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సొంత స్థలం కలిగి ఉన్నారా, ఉందా? ఇంట్లో వివాహిత జంటల సంఖ్య, ప్రస్తుతం నివాసం ఉంటున్న ఇంటి యజమాని ఎవరు, పాత పెంకుటింట్లో ఉంటున్నారా లేక పక్క గృహమా తదితర అంశాలను పరిశీలిస్తూ ఆన్ లైన్‌యాప్‌లో నమోదు చేశారు. జియో టాకింగ్ ద్వారా ఫోటో తీసుకోబడుతుందనీ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల యాప్ లాగిన్ ఐడిలు అందుబాటులో ఉన్నాయని, దరఖాస్తుదారుల వివరాలను పక్కాగా సేకరిస్తూ, వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా యాప్ లో వివరాలను అప్లోడ్ చేయాలని అధికారులకు సూచించారు. సర్వే ప్రక్రియను నిబద్ధతతో చేపడుతూ గడువులోపు పూర్తి చేయాలని సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా సర్వే నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి శ్యామ్ సుందర్, ఎం.పి.డి.ఓ అజార్ మొహియుద్దీన్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థులకు

# నాణ్యమైన భోజనం అందించాలి

## - గురుకుల పాఠశాలలు వ్యవసాయ కళాశాల ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి





**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** ప్రభుత్వ విద్యా సంస్థల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం వడ్డించాలని జిల్లా కలెక్టర్ ఆదర్ష్ సురభి ఆదేశించారు. బుధవారం కలెక్టర్ వనపర్తి మండల పరిధిలోని పెద్దగూడెం శివారులో ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే వ్యవసాయ మహిళా డిగ్రీ కళాశాల, జిల్లా కేంద్రంలోని మైనార్టీ బాలికల జూనియర్ కాలేజ్ లను ఆకస్మికంగా సందర్శించారు. వ్యవసాయ కళాశాల, మైనారిటీ కళాశాలలో వంట సామాగ్రిని భద్రపరిచిన గదులను తనిఖీ చేసిన కలెక్టర్ రిజిస్టర్లను పరిశీలించారు. స్టాక్ వచ్చినప్పుడు రిజిస్టర్ లో ఎంట్రీ చేయాలని చెప్పారు. విద్యార్థుల సమక్షంలోనే స్టాక్ ను దించుకోవాలని సూచించారు. వంట సామాగ్రి కి సంబంధించిన వస్తువులు ఎక్స్పైరి డేట్ తప్పనిసరిగా చెక్ చేయాలని చెప్పారు. కలెక్టర్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం ముందుగా సూపర్ వైజర్లు తిన్న తర్వాతే విద్యార్థులకు వడ్డించాలని సూచించారు. ఒకవేళ ఆహారం రుచికరంగా లేకపోతే

మిగతా 2లో

# మక్తల్ మార్కెట్ కమిటీ పాలకవర్గం ఏర్పాటు

## - జీవో విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం - మార్కెట్ చైర్మన్‌గా గవినోళ్ల రాధ, వైస్ చైర్మన్‌గా గణేష్ కుమార్




**మక్తల్ మేజర్ న్యూస్ :** మఖ్తల్ కు మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 885 ను బుధవారం జారీ చేసింది. మార్కెట్ చైర్మన్ గా మాజీ జెడ్పిటిసి లక్ష్మారెడ్డి సతీమణి గవినోళ్ల రాధ ఎంపిక కాగా... వైస్ చైర్మన్ గా గణేష్ కుమార్ ను నియమించారు. వీరితోపాటు మరో 12 మంది సభ్యులను కమిటీ సభ్యులుగా నియమించారు. అదనంగా మరో నలుగురు మాగనూరు పి ఎస్ ఎస్ చైర్మన్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, మక్తల్ వ్యవసాయ శాఖ ఏడి, మఖ్తల్ మున్సిపల్ చైర్మన్ సభ్యులుగా ఉండనున్నారు. చైర్మన్ ,వైస్ చైర్మన్ ల తో కలుపుకొని మొత్తం 18 మందితో నూతన కమిటీ పాలకవర్గం ఏర్పాటైనట్లు సెక్రటరీ చంద్రశేఖర్ తెలిపారు. సభ్యులుగా ఎంపికైన వారిలో శ్రీనివాసులు, రంజిత్ కుమార్ రెడ్డి, శాలంబిన్ ఉమర్, టి నాగప్ప, పాతింటి విష్ణువర్ధన్ రెడ్డి , ఫయాజ్, మహేష్, గుడ్డి బాలప్ప, శంకర్ లింగం, ఆంజనేయులు, జనార్ధన్ గుప్తా, నాగప్ప ఉన్నారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్, వైస్ చైర్మన్ తో పాటు సభ్యులుగా నియమించిన అందరూ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరితోపాటు సీఎం రేవంత్ రెడ్డి, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లకు ధన్యవాదాలు తెలిపారు.

## కాంగ్రెస్ 6 మోసాలు 66 అబద్ధాలపై నేడు బీజేపీ భారీ బైక్ ర్యాలీ, కార్నర్ మీటింగ్

### - జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ.. జిల్లా అధికార ప్రతినిధి మీడియా ఇన్చార్జి పెద్దిరాజు హాజరుకానున్న మాజీ ఎంపీ పీ రాములు తల్లోజు ఆచారి





**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తైన గత ఎన్నికల్లో 6 గ్యారంటీల మాటున ఇచ్చిన 420 అబద్ధపు హామీల వైఫల్యాలపై 6 మోసాలు 66 అబద్ధాల పేరిట భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు గురువారం వనపర్తిలో నియోజకవర్గ స్థాయి బైక్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని,మొదటగా 7 మండలాలు పెబ్బేరు మున్సిపాలిటీ వారి మండలాలలో మండల పార్టీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ ఆయా మండలాలలోని గ్రామాలను కలుపుతూ మధ్యాహ్నం మూడు గంటలకు జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల మైదానానికి చేరుకుంటుందని జిల్లా కేంద్రానికి సంబంధించిన బైక్ ర్యాలీతో కలిసి సాయంత్రం ఐదు గంటలకు మున్సిపల్ పురవీధుల గుండా చైతన్య రథం, మైక్ సౌండ్ సిస్టంతో భారీ బైక్ ర్యాలీ నిర్వహిస్తూ సాయంత్రం 6 గంటలకు రాజీవ్ చౌరస్తాకు చేరుకొని అక్కడ జరిగే కార్నర్ మీటింగ్ తో ముగుస్తుందని జిల్లా అధ్యక్షుడు డి నారాయణ జిల్లా అధికార ప్రతినిధి మీడియా ఇంచార్జ్ పెద్దిరాజులు పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ఎండగడుతూ జరిగే ఈ భారీ బైక్ ర్యాలీ మరియు కార్నర్ మీటింగుకు ముఖ్య అతిథులుగా జాతీయ ఓబిసి కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి మాజీ పార్లమెంటు సభ్యులు పోతుగంటి రాములు పాల్గొననున్నారని నియోజకవర్గంలోని రాష్ట్ర జిల్లా మరియు మండల బూత్ కమిటీ నాయకులు తప్పనిసరిగా పాల్గొని బైక్ ర్యాలీ కార్నర్ మీటింగ్ విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు డి నారాయణ జిల్లా అధికార ప్రతినిధి మీడియా ఇన్చార్జి పెద్దిరాజు పేర్కొన్నారు.

## బుద్ధారం చెరువు. ఖిల్లా గణపురం గణపసముద్రం రిజర్వాయర్ల ల కాలువల నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లిస్తాం...

### - భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డితో వనపర్తి ఎమ్మెల్యే తూడిమేగా రెడ్డి సమావేశం..



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** బుద్ధారం చెరువు మరియు ఖిల్లా గణపురం గణపసముద్రం రిజర్వాయర్ల కాలువల నిర్మాణాల్లో భూములు కోల్పోయిన రైతులందరికీ ప్రభుత్వ నిబంధనల మేరకు నష్టపరిహారం చెల్లిస్తామని వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి తెలిపారు.. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోని జల సౌదాలో బుధవారం రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మాత్యులు ఉత్తంకుమార్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా శాసనసభ్యులు మేఘా రెడ్డి గారు వనపర్తి నియోజకవర్గ పరిధిలోని నీటిపారుదల శాఖ తరఫున చేపట్టే పలు కాలువల మరమ్మత్తులు, నిర్మాణాలు, యాసంగి సీజన్ కు సాగునీటి విడుదల ప్రక్రియ పై మంత్రితో చర్చించారు బుద్ధారం చెరువు రిజర్వాయర్, ఖిల్లా గణపురం గణపసముద్రం రిజర్వాయర్, పలు కెనాల నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం లాంటి విషయాలపై ఎమ్మెల్యే సుదీర్ఘంగా చర్చించారు అందుకు సానుకూలంగా స్పందించిన మంత్రి త్వరలోనే సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపడతామని పేర్కొన్నట్లు ఎమ్మెల్యే తెలిపారు ఈ ప్రత్యేక సమావేశంలో జిల్లా మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు, ఉమ్మడి పాలమూరు జిల్లా నియోజకవర్గాల శాసనసభ్యులు నీటి పారుదల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన భోజనం అందించాలి

(మొదటిపేజీ తరువాయి)



తిరిగి మళ్ళీవండివిద్యార్థులకు వడ్డించాలనిచెప్పారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని సూచించారు. ఆర్డీవో సుబ్రహ్మణ్యం, తాసిల్దార్ రమేష్ రెడ్డి, ఇతర అధికారులు, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## సైన్స్ తోనే మానవుని మనుగడ

(మొదటిపేజీ తరువాయి)

అయి ఉంటుందని తెలిపారు. తను కూడా సైన్స్ విద్యార్థి నని ఒక డాక్టర్ గా సైన్స్ విలువ సమాజంలో ప్రాముఖ్యత తనకు తెలుసు నని ఈ సందర్భంగా చెప్పారు. జిల్లా ప్రతిష్టను ప్రపంచ స్థాయిలో రాణించే దిశగా శాస్త్రవేత్తలు తయారు కావాలని ఎమ్మెల్యే ఈ సందర్భంగా కోరారు. విద్యార్థులు విద్యతో పాటు వివిధ రంగాల్లో రాణించాలన్నారు. నేటి బాలలే భావిభారత శాస్త్రవేత్తలని,అదిశగా విద్యార్థుల ఆలోచనలు ఉండేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహించాలని శాసనసభ్యులు డాక్టర్ రాజేష్ రెడ్డి, తెలిపినారు. నాగర్ కర్నూల్ డిఈఓ రమేష్ కుమార్ మాట్లాడుతూ.... మానవ మనుగడకు ముడిపడి ఉన్న సైన్సును విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించేందుకు జిల్లాస్థాయి విజ్ఞాన ప్రదర్శనలు ఇంతగానో తోడ్పడతాయన్నారు. విద్యార్థులు ఎంతోమంది శాస్త్రవేత్తలను ఆదర్శంగా తీసుకొని భావిశాస్త్రవేత్తలుగా ఎదగాలని డీఈఓ ఆకాంక్షించారు. అనంతరం ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థులు రూపొందించిన ప్రదర్శన గదులను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ రాజేష్ రెడ్డి డిఇఓ రమేష్ కుమార్ ప్రారంభించి విద్యార్థుల రూపొందించిన ప్రదర్శనలను ఆసక్తిగా తిలకించి ప్రదర్శనల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిన చారగొండ విశ్వశాంతి హై స్కూల్ విద్యార్థులు, కల్వకుర్తి కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయ విద్యార్థులు, లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాల విద్యార్థుల నృత్యాలను తిలకించి విద్యార్థులను ప్రత్యేకంగా కలెక్టర్, ఎమ్మెల్యే, డీఈవో అభినందించారు. జిల్లావ్యాప్తంగా 400 పాఠశాలల నుండి 512 ప్రదర్శనలను విద్యార్థుల రూపొందించారు. మూడు రోజులపాటు నిర్వహించే జిల్లా స్థాయి ప్రదర్శనలను జిల్లాలోని విద్యార్థులందరూ తిలకించనున్నట్లు జిల్లా సైన్స్ అధికారి రాజశేఖర్ రావు తెలిపారు. ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా ఉపాధ్యాయుడు గుడిపల్లి నిరంజన్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్, జిల్లా సైన్స్ అధికారి రాజశేఖర్ రావు, నోడల్ అధికారి కురుమయ్య, ఏసీ రాజశేఖర్ రావు, జిల్లా ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, జిల్లాలోని వివిధ ఉపాధ్యాయ సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఫిజికల్ సైన్స్ బయో సైన్స్ ఉపాధ్యాయులు, గైడ్ టీచర్లు 1500 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపకుల కొరకై దరఖాస్తులు

**నర్వ మేజర్ న్యూస్:** నారాయణపేట జిల్లా నర్వ మండలం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో అతిథి అధ్యాపకుల కొరకై అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు స్పెషల్ ఆఫీసర్ శిరీష ప్రకటనలో తెలిపారు కస్తూర్బా గాంధీ బాలికల కళాశాలలో పిజిసిఆర్టి ఇంగ్లీష్ బోధించేందుకు బీఈడీ సంబంధిత సబ్జెక్టుల్లో పిజి మరియు జిల్లా స్థానికత కలిగి ఉన్న మహిళల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆమె తెలిపారు ఎంపికైన అభ్యర్థులు డిసెంబర్ నుండి మార్చి వరకు అతిథి అధ్యాపకులుగా బోధించాల్సి ఉంటుంది డిసెంబర్12 నుండి 16వ తేదీ వరకు గడవు ఉన్నట్లు తెలిపారు అభ్యర్థులు దరఖాస్తులను కస్తూర్బా గాంధీ కళాశాల నర్వ నందు అందించాలని పూర్తి వివరాలపై సెల్ నెంబర్ 8500464450 కు సంప్రదించాలని కోరారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల వివరాలను యాప్ లో సర్వే సేకరణ



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** చిన్నచింతకుంట మండల కేంద్రంలోని ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు గతంలో ప్రజాపాలనలో చేసుకున్న లబ్ధిదారుల వివరాలను బుధవారం ఎం పి ఓ, అనిల్ కుమార్ గ్రామ పంచాయతీ కార్యదర్శి సంతోష్ తో కలిసి ఇందిరమ్మ ఇండ్ల యాప్ లో దరఖాస్తు దారులు బిపిఎల్ వర్గం ప్రస్తుత నివాస గృహానికి సంబంధించిన పూర్తి వివరాలను సేకరించారు ఇంటి పరిస్థితి పై లోపల బయట ఫోటోలు అదేవిధంగా నిర్మాణం తలపెట్టిన స్థలము దానికి సంబంధించిన పూర్తి వివరాలను ఇందిరమ్మ మొబైల్ యాప్ లో అప్లోడ్ చేయడం జరిగింది ఈ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల వివరాల సేకరణలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ఎస్, శేఖర్, ఎండి గౌస్, కొండ గోకరి స్వప్న, కురువ జయమ్మ పాల్గొన్నారు.

## సీఎం కప్ క్రీడా కార్యక్రమాన్ని ప్రారంభించిన వ్యవసాయ మార్కెట్ చైర్మన్




**పెబ్బేరు మేజర్ న్యూస్ :** పెబ్బేరు మండలంలో బుధవారం మండల స్థాయి సీఎం కప్ టోర్నమెంట్ కబడ్డీ, కోకో, వాలీబాల్ పోటీ కార్యక్రమాన్ని మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రమోదిని పాండేశ్వరి రెడ్డిచే ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలు విద్యార్థిని విద్యార్థులకు మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యానికి ఎంతగానో మేలు చేస్తాయని అన్నారు. క్రీడలలో పెబ్బేరు పట్టణానికి ఉన్నతమైన పేరు ప్రఖ్యాతలను తీసుకురావాలని విద్యార్థులకు తెలియజేశారు. వనపర్తి జిల్లాకి స్పోర్ట్స్ హబ్ యూనివర్సిటీని ఇచ్చినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డికి ఎమ్మెల్యే మెగా రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి,నోడల్ అధికారి నాగేంద్రం, ఎస్సై హరి ప్రసాద్ రెడ్డి, ఎంపీడీవో రవి మున్సిపల్ కమిషనర్ గణేష్, కౌన్సిలర్ కార్వాకుల వెంకట రాములు , కౌన్సిలర్ ఎల్ల స్వామి ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గౌని యుగంధర్ రెడ్డి, మండల యువజన అధ్యక్షుడు యం. రాజేష్, అసెంబ్లీ అధ్యక్షుడు సాయి రెడ్డి ,యూత్ కాంగ్రెస్ సభ్యులు నరేష్, రమేష్, మల్లేష్, స్వామి,పాలకవర్గం సభ్యులు, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు జరిగింది.

## మంత్రిగిరి దక్కేనా?

(మొదటిపేజీ తరువాయి)

చేసుకుంది. అదిగో పదవి, ఇదిగో పదవి అంటు కాలయాపన జరుగుతుంది. ఈ నేపథ్యంతో మహబూబ్‌నగర్ పార్లమెంట్ పరిధిలో మంత్రి పదవి బిసిలకు ఇవ్వాలని పలువురు ముఖ్యమంత్రిని కోరుతున్నారు. ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో అనేక అంశాలు చర్చకు వచ్చాయి. ఈ సమావేశాల తర్వాత శ్రీహరికి మంత్రి పదవి ఇవ్వడం ఖాయం అని పలువురు కాంగ్రెస్ నాయకులు అంటున్నారు. పలు దఫాలుగా ఢిల్లీ వెళ్ళి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంత్రి వర్గం విస్తరణ విషయంలో కూడా అధిష్టానం నుండి అనుమతి తీసుకున్నట్లు తెలుస్తుంది. అదేవిధంగా జిల్లాలో చాలా మంది సీనియర్ నాయకులు పార్టీ కోసం శ్రమిస్తున్నారు. వారిని కూడా దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ పరంగా పలు నామినేటెడ్ పదవులు కట్టబెట్టె అవకాశాలు లేకపోలేదు అని రాజకీయ పరిశీలకులు అంచనా వేస్తున్నారు.

# సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులను రేగుల రైజు చేయాలి






**అలంపూర్ మేజర్‌న్యూస్ :** సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని బుధవారం రోజు అలంపూర్ మండల కేంద్రంలోని సిబ్బంది ధర్నాకు దిగారు. ముందుగా ఆలంపూర్ ఎంఆర్సి భవనంకు తాళం వేసి ధర్నాలో పాల్గొన్నారు. గత కొన్ని సంవత్సరాల నుండి చాలీచాలని జీతంతో విధులు నిర్వహిస్తూ కుటుంబాలను పోషిస్తున్నామని ప్రభుత్వానికి అనేకసార్లు వినతి పత్రాలు ఇచ్చిన ఏ ఒక్క అధికారి నాయకులు ప్రభుత్వం స్పందించడం లేదని అందుకే ధర్నాకు దిగవలసి వస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తమకు న్యాయమైన డిమాండ్లను అమలు చేయాలని చాలీచాలని వేతనాలతో అల్లాడుతున్న మాకు ప్రభుత్వం ఆదుకోవాలని అందుకే మేము రిలే నిరసన దీక్షలు చేపడుతున్నామని సిబ్బంది అన్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలి

## - టీఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి




**పాలమూరు మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యుటిఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి డిమాండ్ చేశారు. బుధవారం ఏ సంఘం జిల్లా కర్యాలయం లో జరిగిన జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథి గా పాల్గొని ప్రశాంగించారు. ప్రభుత్వం అధికారం చేపట్టీ ఏడాది గడిచినా ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం చేయక పోవడం విచారకరం అని విమర్శించారు.ఈ కుబేరులో మూలుగుతున్న బకాయిలను ఇవ్వలేదని, నాలుగు డిఏలు పెండింగ్లో ఉన్నాయని, 2023 జూలై నుండి పిఆర్సి ని అమలు చేయాల్సి ఉందనీ ఆందోళన వ్యక్తం చేశారు. సమగ్ర శిక్షలో పనిచేస్తున్న కేజీబీవీ, యుఆర్ఎస్, కాంటాక్ట్ ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.మినిమం టైమ్ స్కేల్ ఇచ్చి కనీస వేతనాన్ని అమలు చేయాలని,జీ ఓ -317 లోపాలను సవరించి స్థానికతకు ప్రాధాన్యత ఇవ్వాలని, స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులను తమ సొంత ప్రాంతాలకు తిరిగి తీసుకురావాలని డిమాండ్ చేశారు. టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎన్ వెంకటేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్ ఉపాధ్యక్షులు పి. ఉమాదేవి, ఆర్ నర్సింలు, జిల్లా కోశాధికారి వీ.భాస్కర్, జిల్లా కార్యదర్శులు అజయ్, కిస్త్య నాయక్, రాములు, కృష్ణయ్య, వెంకటయ్య, కనకమ్మ, హేమంత్ కుమార్, మన్యం, సుదర్శన్ వేణుగోపాల్ పాల్గొన్నారు.

# అధికారులు భోజన తీరును పరిశీలించాలి : అడిషనల్ కలెక్టర్ శివేంద్ర ప్రతాప్



**చిన్నచింతకుంట, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ సంక్షేమ హాస్టల్ లు, కస్తూర్బా పాఠశాల, ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ ఆదేశించారు. బుధవారం మండల కేంద్రంలోని ఎస్సీ, బీసీ సంక్షేమ హాస్టల్‌లు, కస్తూర్బా గాంధీ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఎస్సీ, బీసీ సంక్షేమ హాస్టల్లో వంటగది, వంట సామాగ్రి నిలువ ఉంచే గదులను పరిశీలించి ప్రభుత్వం సరఫరా చేస్తున్న బియ్యాన్ని పరిశీలించారు. పురుగు, చిట్టెలు పట్టిన బియ్యాన్ని వండరాదని, నాణ్యమైన బియ్యాన్ని అన్నం వండేందుకు ఉపయోగించాలని ఎస్సీ హాస్టల్ వార్డెన్ ఆదేశించారు. అక్కడి కూరగాయలు, సరుకులను పరిశీలించారు. విద్యతోపాటు విద్యార్థులకు ప్రభుత్వ నిబంధనల మేరకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని, అక్కడి కూరగాయలను పరిశీలించి విద్యార్థినిలకు రుచికరమైన భోజనం అందించాలని, స్టాక్ పాయింట్ లోని బియ్యాన్ని తనిఖీ చేశారు.ఇక్కడ కూడా విద్యార్థులకు నాసిరకంగా భోజనాన్ని అందిస్తే అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ప్రతినిత్యం మండల స్థాయి వివిధ శాఖల అధికారులు ఆయా ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్న భోజనాన్ని పరిశీలించాలన్నారు. నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించడంపై సంతృప్తి వ్యక్తం చేశారు.అడిషనల్ కలెక్టర్ వెంట తహసిల్దార్, కె,ఎల్లన్న, ఎంపీడీవో,జి, సుధాకర్ రెడ్డి, ఎంఈఓ,పి, మురళి కృష్ణ, ఎంపీ ఓ అనిల్ కుమార్, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు, పి,గంగయ్య, పంచాయతీ కార్యదర్శి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రానికి వచ్చే బాలింతలకు పాలు, గుడ్లు కేంద్రంలోనే అందించాలి

## - ఉయ్యాలవాడలోని అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** ఉయ్యాలవాడ లోని అంగన్వాడీ కేంద్రాన్ని బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆకస్మికంగా తనిఖీ చేసి అంగన్వాడిలో అభ్యసిస్తున్న విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించారు. అంగన్వాడికి వచ్చే విద్యార్థులు ఎంతమంది ఉన్నారు, అంగన్వాడి కేంద్రంలో విద్యార్థుల బరువు, ఎత్తు వివరాలను సైతం అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ %""% అంగన్వాడి సెంటర్లో ఉత్తమ విద్యా బోధన అందుతుందని అంగన్వాడీ పిల్లల సామర్థ్యాలు స్వయంగా పరిశీలించడం జరిగిందని చెప్పారు., అంగన్వాడీ లో చదువుకునే పిల్లలకు అత్యుత్తమ బోధనతో పాటు పౌష్టికాహారాన్ని అందిస్తూ. ప్రభుత్వ పాఠశాలలు విద్యా ప్రమాణాలు మెరుగుకు కృషి చేయాలని అంగన్వాడి సూపర్వైజర్ కు సూచించారు. జిల్లాలోని అన్ని అంగన్వాడి కేంద్రాలను తప్పనిసరిగా ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఖచ్చితంగా నిర్వహించాలని సూచించారు. విద్యార్థులను పలుకరించి వారికి అందిస్తున్న భోజన, వసతి సదుపాయాలు, రోజువారీ దినచర్య గురించి ఆరా తీశారు. బాలింతలకు అంగన్వాడి కేంద్రంలోనే పాలు, ఉడకబెట్టిన గుడ్లను అందిస్తున్నారా లేదా అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట నాగర్ కర్నూల్ ఆర్ ఐ అబిద్ అలీ , అధికారులు తదితరులు ఉన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని సాధించాలి : ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని లక్ష్య సాధన దిశగా అడుగులు వేయాలని గద్వాల ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి అన్నారు. బుధవారం గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలిక ఉన్నత పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించబోయే తెలంగాణ రాష్ట్ర గణితం ప్రతిభ (టాలెంట్ టెస్ట్ ప్రశ్నాపత్రం) ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యే సతీమణి చేతుల మీదుగా తెలంగాణ గణితం ప్రతిభ టాలెంట్ టెస్ట్ ప్రశ్న పత్రం అందజేశారు. అదేవిధంగా పాఠశాలలోని ప్రార్థన స్థలం లోని నూతన డయాస్( స్టేజ్ )ను ప్రారంభించారు. అనంతరం గణిత శాస్త్రంలోని ఉపాధ్యాయులను శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు. పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ... నేడు రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ గణిత టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు. మన జిల్లాలో మన పాఠశాలలో నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే సహకారంతో పాఠశాలను అభివృద్ధి చేసుకోవడం జరిగిందని, ఈ బాలికల పాఠశాల అభివృద్ధి గురించి అనునిత్యం ఎమ్మెల్యే ఆలోచించడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే కాకముందు నుండి ఈ పాఠశాల స్థలములు పక్కన ఉన్న స్థలాన్ని కూడా పాఠశాల అభివృద్ధి కొరకు కేటాయించేలా చేయడం జరిగిందన్నారు. ఎన్నో కోట్ల విలువ గల భూమిని పాఠశాలకు ప్రభుత్వం ద్వారా అప్పగించడం జరిగిందన్నారు. గెలిచిన పాఠశాలలకు స్థలాన్ని కేటాయించి వెంటనే నిధులను కేటాయించి రూ.60 లక్షలు అభివృద్ధికి ఎమ్మెల్యే అందించడం జరిగిందన్నారు. అదేవిధంగా భవిష్యత్తులో ల్యాబ్లు, డైనింగ్ హాల్, లైబ్రరీ, అన్ని రకాల వసతులను ఏర్పాటు చేసే విధంగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఎమ్మెల్యే సతీమణి మాట్లాడుతూ.. రాష్ట్రంలో మన జిల్లాకు మంచి పేరు తెచ్చే విధంగా ప్రతి ఒక్క విద్యార్థి కృషి చేయాలన్నారు. ఎమ్మెల్యే పాఠశాల అభివృద్ధి కొరకు అన్ని విధాలుగా కృషి చేయడం జరుగుతుందన్నారు. మన ప్రాంతంలోని ఉన్న ఈ బాలికల పాఠశాలను అన్ని హంగులతో ఏర్పాటు చేసే విధంగా ఎమ్మెల్యే అహర్నిశలు కృషి చేయడం జరుగుతుందన్నారు. భవిష్యత్తులో కూడా రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా గద్వాల బాలికల ఉన్నత పాఠశాలను ప్రవేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఎమ్మెల్యేతో పాటు నేను కూడా ఈ పాఠశాల అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు గణిత పరీక్ష కాకుండా భవిష్యత్తులో అన్ని రకాల టాలెంట్ టెస్ట్ లలో కూడా పాల్గొనాలన్నారు. త్వరలో జరగబోయే పదవ తరగతి పరీక్షలలో విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించి మీ తల్లిదండ్రులకు పాఠశాలకు, గద్వాల ప్రాంతానికి మంచి పేరు ప్రతిష్టలు వచ్చే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మహబూబ్, మహిళా నాయకురాలు రాధా పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ యువ ఆటగాళ్ల వెలికితీత కోసమే సీఎం కప్ : ఎంపీడీఓ మచ్చేందర్



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సీఎం కప్ నిర్వహణలో భాగంగా రాజాపూర్ మండల కేంద్రంలో రెండు రోజుల నుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీఎం కప్ మండల చైర్మన్ ఎంపీడీఓ మంచందరనాథ్, ఎంఇఓ సుధాకర్ ఆధ్వర్యంలో సీఎం కప్ నిర్వహించారు. ఈ సందర్భంగా కబడ్డీ,ఖోఖో,వాలీబాల్ నిర్వహించి గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువ ఆటగాళ్లను జిల్లా స్థాయికి పంపించడం అక్కడి నుండి రాష్ట్ర స్థాయికి పంపించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంపీడీఓ మచందరనాథ్ ఆటగాళ్లను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఉన్న ఆటగాళ్లను వెలికితీయడం కోసం పల్లెల నుండి ప్రపంచ స్థాయి విజేతల ఎంపిక కొరకు సీఎం కప్ నిర్వహించి గ్రామం,మండల స్థాయి,జిల్లా స్థాయి మరియు రాష్ట్రంలో నిర్వహించి మంచి ఆటగాళ్లను ప్రపంచ స్థాయికి పంపించే విధంగా కృషి చెయ్యాలని వారు కోరారు. సీఎం కప్ కు సహకరించిన దాతలు బచ్చిరెడ్డి,కత్తెర కృష్ణయ్య, శ్రీనివాస్ , యాదయ్య, గోనెల రమేష్, నరహరి, వెంకటేశ్వరెడ్డి,శేఖర్ గౌడ్,కట్ట సంతోష్, రమణ, విక్రమ్ రెడ్డిలకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రావ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కృష్ణయ్య, పోలేపల్లి యాదయ్య, రమేష్, నసీర్ బేగ్, గణేష్, పాఠశాల ఉపాధ్యాయులు ,విద్యార్థులుపాల్గొన్నారు.

# అలంపూర్ పేరు క్రీడలలో రాష్టస్థాయిలో మారుమోగాలి

## - సీఎం కప్పును ప్రారంభించిన జిల్లా గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీను





**ఆలంపూర్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చదువు విషయమే కాకుండా క్రీడలలో కూడా తెలంగాణ బిడ్డలు ముందుకు రావాలని ఆయన ఆదేశాలతో అలంపూర్ నియోజకవర్గం విద్యార్థులు అల్లంపూర్ పేరు ప్రఖ్యాతలను నిలబెట్టాలని జోగులాంబ గద్వాల జిల్లా గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీను మార్కెట్ యాడ్ చైర్మన్ బింగి దొడ్డి దొడ్డప్ప అన్నారు. బుధవారం రోజు అలంపూర్ పట్టణ కేంద్రంలోని మాంటేశ్వరి పాఠశాలలో సీఎం కప్పు క్రీడలను వారి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చదువు విషయమే కాకుండా క్రీడాల్లో కూడా తెలంగాణ బిడ్డలు ముందుకు రావాలని ఆశించి సీఎం కప్పును పెట్టడం జరిగిందన్నారు .మీరందరూ కూడా అలంపూర్ స్థాయి నుండి జిల్లా స్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు వెళ్లి ముఖ్యమంత్రి చేతుల మీదగా కప్పున అందుకోవాలని కోరుకుంటున్నాం అని అలంపూర్ పేరును రాష్ట్ర మొత్తం వినపడేలాగా పేరు నిలబెట్టాలని క్రీడాకారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కుమార్, అలంపూర్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అడ్డాకుల రాము, ఆలయం ధర్మకర్త గోపాల్ ,ఆలయం ధర్మకర్త జగన్ నాయుడు ,మాజీ జెడ్పిటిసి మద్దిలేటి ,ధనుంజయ్ ,అలంపూర్ యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు దేవరపోగు నరసింహ యూత్ కాంగ్రెస్ జిల్లా సెక్రెటరీ మహేష్ యూత్ కాంగ్రెస్ నాయకులు దేరన్, రాముడు, బాబు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
గురువారం
12 డిసెంబరు 2024

## విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి
## ఎంపీడీవో సుధాకర్ రెడ్డి



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని ఎంపీడీవో సుధాకర్ రెడ్డి ఆకాంక్షించారు గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థుల్లోని క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకే సీఎం కప్ క్రీడలు ఎంతో దోహదపడుతుందన్నారు.బుధవారం మండలంలోని లాల్కోట జడ్పీ ఉన్నత పాఠశాల మైదానంలో మండలంలోని ప్రభుత్వ పాఠశాలలతో పాటు కస్తూర్బా పాఠశాల విద్యార్థులకు కో కో, వాలీబాల్, కబడ్డీ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ, పి మురళీకృష్ణ ,తహసిల్దార్ కే ,ఎల్లన్న ఇద్దరు కలసి కబడ్డీ టీం లో పాల్గొని కబడ్డీ ఆడి ఈ క్రీడా పోటీలను ప్రారంభించారు పోటీల్లో గెలుపొందిన విజేతలకు ప్రశంసా పత్రం తో పాటు బహుమతులను అందజేశారు.ఈ పోటీలలో కస్తూర్బా విద్యార్థినిలు వాలీబాల్, కోకోలో ప్రథమ బహుమతి, కబడ్డీలో ద్వితీయ బహుమతి ని సాధించారు.వీరికి అధికారులు అభినందిస్తూ ప్రశంసా పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్, కే, ఎల్లయ్య ఎంఈఓ మురళీకృష్ణ ,ఎస్సై ఆర్ శేఖర్, ఎం పి ఓ అనిల్ కుమార్, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు పి, గంగయ్య ఆయా జెడ్పి పాఠశాల పీఈటీలు ,విద్యార్థులు పాల్గొన్నారు.

### రాజమూర్‌లో ఆంజనేయ స్వామి ఆలయ హుండీ లెక్కింపు



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండల పరిధిలోని చిన్న రాజమూర్ శ్రీ శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం ఆలయ హుండీ లెక్కింపు బుధవారం నిర్వహించారు. ఈ లెక్కింపును ఆలయ చైర్మన్ రాఘవేంద్ర చారి, ఈవో ప్రసాద్, దేవాదాయ శాఖ పరిశీలకులు, ఆలయ అర్చకులు హన్మేష చారి, జీకేఆర్ ఫౌండేషన్ చైర్మన్ కోన రాజశేఖర్, సమక్షంలో ఉండిని లెక్కించగా .ఆదాయం 4,17,410 రూపాయలు వచ్చిందన్నారు. వచ్చిన ఆదాయాన్ని ఆలయ అభివృద్ధికి ఖర్చు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ప్రేమ్ కుమార్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### కరాటే పోటీల్లో పతకాలు సాధించడం అబినందనీయం
### - విద్యార్థినులకు ఘనసన్మానం



**పాలమూరు మేజర్‌న్యూస్:** తమ పాఠశాల విద్యార్థులు మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో పతకాలు సాధించడం అబినందనీయమని జిల్లా కేంద్రం మోమిన్ వాడి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉర్దూ మీడియం హెడ్మాస్టర్ మిర్జా పైజుల్లా బేగ్ అన్నారు. హైదరాబాద్ లోని కోట్ల విజయ్ బాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో ఇటీవలజరిగిన మార్షల్ ఆర్ట్స్ ఓపెన్ కరాటే పోటీల్లో పాఠశాల విద్యార్థినులు అయేషా బేగం, హఫ్సా బేగం కటాస్ విభాగంలో మెరుగైన ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు సాధించారు. బుధవారం పాఠశాలలో విద్యార్థినులను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాదించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో స్కూల్ చైర్పర్సన్ సైరా బేగం, ఉపాధ్యాయులు ఖయ్యుం, మహ్మది బేగం, షీల, పీఈటీ ఎండి.రహెమత్, కరాటే మాస్టర్ జహంగీర్ పాషా ఖాద్రీ పాల్గొన్నారు.

### ఆలయ పునర్నిర్మాణానికి పూజలు



**నవాబుపేట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కారుకొండ గ్రామంలో శ్రీ రామలింగేశ్వర స్వామి, సీతారామచంద్ర స్వామి, ఆంజనేయస్వామి, నవగ్రహాలు, కొలువై ఉన్న దాదాపు రెండు దశాబ్దాల క్రిందటి పురాతన ఆలయం శిథిలావస్థకు చేరుకోవడం వలన గ్రామ పెద్దలు దేవాలయ పునర్నిర్మాణాన్ని తలపెట్టినారు. ప్రస్తుతం ఈ ఆలయంలో కొలువుదీరిన దేవతామూర్తులను ఆగమశాస్త్రం ప్రకారం విగ్రహాలను తీసి,ఆలయ పునర్నిర్మాణం తర్వాత యధా స్థానాలలో పునః ప్రతిష్ట చేయ తలపెట్టినారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పురుషోత్తం,డిసిసి జనరల్ సెక్రెటరీ బంగ్ల రవీందర్ రెడ్డి,జిల్లా పాడి పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు రాజ్ కుమార్,గ్రామ పెద్దలు స్త్రీలు పురుషులు అధిక సంఖ్యలో యజ్ఞంలో పాల్గొని ఆలయ పునర్నిర్మాణ కార్యక్రమాన్ని చేపట్టారు.

## తెలంగాణ కాంగ్రెస్ ప్రజా సంక్షేమ పాలనలో ప్రజలు సఫలీకృతం

- ప్రజల కోసం పనిచేసే ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్
- నిరుద్యోగ యువతను రోడ్డున పడేసింది బిఆర్ఎస్ పార్టీ
- అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపాలైన మాజీ ఎమ్మెల్యే ఆల రాష్ట్రంలో లేరా
- సంక్షేమ పథకాల అమలుపై ప్రజాధనాన్ని దోచుకునేందుకు చూసినా నీ అనుచరులను అడగాలి
- అధికారంలోకి వచ్చిన రెండు నెలల వ్యవధిలో 11వేల ఉపాధ్యాయ ఉద్యోగాలు భర్తీ చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం
- ప్రజా సంక్షేమ పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడు పై చేయి
- మదనాపురం వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్



**కొత్తకోట మేజర్ న్యూస్ :** ప్రజల కోసం పనిచేసే ప్రజా ప్రభుత్వం మీద మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి తప్పుడు ఆరోపణలు చేయడం సరి కాదని మదనాపురం మార్కెట్ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్ అన్నారు. నవోదయ పాఠశాల బిఆర్ఎస్ పార్టీ ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డి ఎమ్మెల్యే ఆల కృషివల్లె వచ్చిందని మంగళవారం మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీపై చేసిన ఆరోపణలకు బుధవారం కొత్తకోట మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు విలేకరులు ఏర్పాటు చేయడం జరిగింది. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనపై విసుగుచెందిన రాష్ట్ర ప్రజలు అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీపై అచంచల నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించుకున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలిచిన ఏడాది కాలంలో రాష్ట్రంలో మహిళలకు మాత్రమే ఉచిత బస్సు ప్రయాణం చేయడం తప్ప ఎలాంటి ప్రజా సంక్షేమ పథకాలు అమలు లేదని మాజీ ఎమ్మెల్యే ఆల చేసిన ఆరోపణలపై మార్కెట్ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలో ఓటమి ఎదుర్కొన్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి తెలంగాణ రాష్ట్రాన్ని వదిలేసి వెళ్లినట్టుందని విమర్శించారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంలో అమలవుతున్న ప్రజాసంక్షేమ పథకాలను చూస్తూ ఈ విధంగా మాట్లాడడం విడ్డూరంగా ఉందని అన్నారు. తెలంగాణ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీల మేరకు రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు , యావత్ భారత దేశంలో ఎక్కడలేని విధంగా రైతులకు రెండు లక్షల మేరకు భారీ మొత్తంలో రుణమాఫీ చేసిందని.. గృహ జ్యోతి ద్వారా 200 యూనిట్లకు ఉచిత కరెంటు , 500 రూపాయలకు సబ్సిడీ గ్యాస్ సిలిండర్, రైతులకు క్వింటాల్కు 500 రూపాయలు చొప్పున బోనస్ చెల్లిస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ధీమా వ్యక్తం చేశారు. సన్న వడ్లకు క్వింటాల్కు 500 రూపాయలు చొప్పున బోనస్ తీసుకున్న మీయొక్క బీఆర్ఎస్ నాయకులను కార్యకర్తలను అడిగి నిర్ధారించుకోవాలన్నారు. అవినీతి అక్రమలకు పాల్పడే బిఆర్ఎస్ నాయకులైన మీ అనుచరులు ప్రభుత్వ బోనస్ సొమ్మును కాజేసేనెపంతో ఇతర రాష్ట్రాలలో పండించిన వడ్లను తెలంగాణ రాష్ట్రంనికి తరలిస్తూ బోనస్ సొమ్మును కాజేచేయాలని చూసి పోలీసులకు పట్టుబడిన దొంగలను అడిగి తెలుసుకోవాలని విమర్శించారు. గడచిన కాంగ్రెస్ సంవత్సర పాలన కాలంలో రైతులు ప్రజలు ఏ ఒక్కరు సంతోషంగా లేరని మాజీ ఎమ్మెల్యే చేసిన విమర్శలకు.. బిఆర్ఎస్ పార్టీ పదేళ్ల పాలల్లో నిరుద్యోగులకు ఏ ఒక్క నోటిఫికేషన్ విడుదల చేయలేదని కోచింగ్ల పేర్లతో నిరుద్యోగ యువత కుటుంబాలు అప్పుల బాధతో రోడ్డున పడి ఆత్మహత్యలు చేసుకున్న రోజులు ఉన్నాయన్నారు. ఉద్యోగాల నోటిఫికేషన్ల పేరుతో పరీక్షలు ఏర్పటు చేసి ప్రశ్నాపత్రాల లీకేజీల పేరుతో యువత జీవితాలతో ఆడుకున్నది ఎవరని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు నెలల కాలంలో టీచర్ ఉద్యోగాల నోటిఫికేషన్ విడుదల చేసి 11వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదని అన్నారు. అంతేకాకుండా దేవరకద్ర నియోజకవర్గం అభివృద్ధిలో భాగంగా 2500 మంది విద్యార్థులు చదువుకునేందుకుగాను యంగ్ ఇండియ ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు , కొత్తకోట పట్టణ కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల పునర్నిర్మాణానికి కోటి యాభై లక్షలు , ప్రజా ఆరోగ్య సంక్షేమనికి 50 పడకల ఆస్పత్రిని ఎమ్మెల్యే జిఎంఆర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అధికారం ఎవరికి ఎప్పుడు శాశ్వతం కాదని పేదల తిరుపతిగా పేరుగాంచిన కురుమూర్తి దేవస్థానం అభివృద్ధికి కారిడార్ రూపకల్పనాకు 110 కోట్లు , కొత్తకోట పట్టణానికి ప్రతి నెల 50 వేల రూపాయల ఆదాయం ఉన్నటువంటి కొత్తకోట మున్సిపల్ భవనాన్ని కూల్చివేస్తూ.. అదనంగా 50 వెలు అద్దె చెల్లించి బిఎస్ఎన్ఎల్ టెలిఫోన్ భవనంలో మున్సిపల్ భవనం ఏర్పాటు చేయడంలో బిఆర్ఎస్ స్థానిక నాయకుల అంతరార్థం ఏమిటో తెలియజేయాలన్నారు. రోడ్డు వెడల్పు పేరుతో కొత్తకోట పట్టణాన్ని అస్తవ్యస్తం కొత్తకోటము చెత్త కోటగా మార్చేశారని.. ప్రజాధనంతో సంత బజార్ స్థలంగా ఏర్పాటు చేసినటువంటి ప్రభుత్వ భూమిని అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్ల కోసం సంఘాలకి ఇవ్వడం ఎంతవరకు సబబు అన్నారు. ఎన్నికల అడవిలో శంకుస్థాపనలు , దళిత బంధు అనే పేర్లతో ప్రజలను మోసం చేస్తూ ఓట్లు వేయించుకొని ప్రజలను మోసం చేస్తే అక్రమంగా సంపాదించుకోవడం.. తమకు కావలసినవారికి పనులు చేయడమే తప్పు.. ప్రజల కోసం గాని ప్రజా సంక్షేమం కోసం గాని పనిచేసిన దినాలు లేవని పేర్కొన్నారు. మరి మన దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ దేవరకద్ర నియోజకవర్గానికి ఒక డిగ్రీ కళాశాలను , సీసీ కుంట మండలానికి ఇంటర్మీడియట్ కాలేజీని ఏర్పాటు చేశారని గంటాపరంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్ , కాంగ్రెస్ సీనియర్ నాయకులు జే.ఎన్ బోయేజ్ , వేముల శ్రీనివాస్ రెడ్డి , చర్లపల్లి శేఖర్ రెడ్డి , మాజీ సర్పంచ్ అరుణ శ్రీనివాస్ , జే.యం మిషేక్ , ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి , కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి పాపయ్య రవీందర్ రెడ్డి , ముంత బాలరాజు యాదవ్ ,కురుమూర్తి దేవస్థాన కమిటీ మెంబర్ బాదం వెంకటేశ్వర్లు , డీలర్ శ్రీనివాస్ రెడ్డి , ముంత లక్ష్మయ్య యాదవ్ , మోహన్ రెడ్డి , అంజన్న యాదవ్ , దిలీప్ , వెంకటేష్ , సలీం , నవీన్ , శ్యామ్ , మందడి సుదర్శన్ , కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో చదువుపై దృష్టి సారించాలి : జిల్లా కలెక్టర్ బి. ఎం .సంతోష్



**ఆలంపూర్ మేజర్ న్యూస్ :** తల్లిదండ్రుల కష్టాన్ని గౌరవించి, క్రమశిక్షణతో చదువుపై దృష్టి సాధించి రోల్ మోడల్‌లుగా ఎదగాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు. బుధవారం ఎర్రవల్లి మండలం బీచుపల్లిలోని టి.జి. రెసిడెన్షియల్ స్కూల్ మరియు కాలేజీ (బాలుర)లో విద్యార్థులతో కలిసి కలెక్టర్ రాత్రి పాఠశాలలోనే బస చేసి, ఉదయం విద్యార్థులతో కలిసి దినచర్య కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పాఠశాలలో ఉదయం విద్యార్థులతో పరస్పర సంభాషణ నిర్వహించి, తరగతి గదులు, మెనూ, హాస్టల్ పరిసర ప్రాంతాలను పరిశీలించి, ఉదయం ప్రార్థనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలంటే క్రమశిక్షణ, కష్టపడే తత్వం, తమపై పూర్తి నమ్మకం కలిగి ఉండాలని అన్నారు. మంచి ఫలితాలు సాధించేందుకు నిరంతరం కృషి చేయాలని అన్నారు. హార్డ్ వర్క్ మాత్రమే కాదు, స్మార్ట్ వర్క్ కూడా ఈ రోజుల్లో చాలా అవసరమని సూచించారు. చదువుకోవడంతో పాటు దాని అర్థం, ప్రాధాన్యతను తెలుసుకోవాలని, భవిష్యత్తులో ఆ విషయాలు ఎలా ఉపయోగపడతాయో గుర్తించాలని సూచించారు. మీ సీనియర్లు గొప్ప స్థాయిలో ఉన్నారని, వారిలా మీరు కూడా ఎదగాలన్నారు. ప్రభుత్వ కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని ముందుకు సాగాలన్నారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులు లాజికల్ ఆలోచనతో చదివి, రివిజన్, మోడల్ పేపర్ల ద్వారా ప్రాక్టీస్ చేయాలన్నారు. ఉదయం, రాత్రి స్టడీ అవర్స్‌ను పూర్తిగా ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ సంవత్సరం పాఠశాలలో 10/10 జీపీఏతో కనీసం ఐదుగురు విద్యార్థులు ఉత్తీర్ణులవ్వాలన్నారు. మంచి ఫలితాలు సాధించిన వారికి స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవాల సందర్భంగా ఘనంగా సన్మానిస్తానని అన్నారు. విద్యతో పాటు శారీరక ఆరోగ్యం కూడా ముఖ్యమని, ప్రతి రోజూ విద్యార్థులందరూ వ్యాయామం చేయాలని సూచించారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. మెనూ ప్రకారం ప్రతిరోజు విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించాలని ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులను ఆదేశించారు. తల్లిదండ్రుల కృషిని వృథా చేయకుండా చదువుపై దృష్టి పెట్టాలని, ప్రతి ఒక్కరూ రోల్ మోడల్‌గా నిలవాలని కలెక్టర్ హితబోధ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్,ఉపాధ్యాయులు,విద్యార్థులు, సిబ్బంది, పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి ప్రత్యేక కృషి ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి



**బిజినపల్లి మేజర్ న్యూస్:** ప్రతి గ్రామంలో బడి నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని బడి గుడితో పాటు గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేసేందుకు తాను సిద్ధంగా ఉన్నానని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు బుధవారం మండలపరిధిలోని కారుకొండ గ్రామంలో పాఠశాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు కార్యక్రమానికి హాజరైన ఆయన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గతంలో ఇచ్చిన హామీ మేరకు హెచ్ సి ఎల్ కంపెనీ సుబ్రహ్మణ్యం పాఠశాల నిర్మాణానికి ముందుకు రావడం జరిగిందని అన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే గుడి బడితో పాటు రహదారులు విద్యుత్ సమస్య పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు ప్రజలు ఎలాంటి సమస్యలు ఎదురైనా తన దృష్టికి నేరుగా తీసుకురావాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో అధికారులు నాయకులు ప్రజలు ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 20రోజులవుతున్న పడని వడ్ల డబ్బులు

**నారాయణపేట జిల్లా ప్రతి నిధి మేజర్ న్యూస్ :** దామరగిద్ద మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో రైతులు ప్రభుత్వ వడ్ల కొనుగోలు కేంద్రంలో గత 20 రోజుల క్రింద వడ్లనుఅమ్మడం జరిగింది నేటికీ చాలా మందికి వడ్ల పైసలు ఖాతాలో పడడం లేదని కంసాన్పల్లి మధుగౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ప్రభుత్వం 24 గంటల్లో డబ్బులు వేస్తామని చెప్పి రైతులను ముంచడం సరైంది కాదన్నారు.

## పేటలో 14న సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలోఈనెల 14న సామూహిక హనుమాన్ చాలీస పారాయణం నిర్వహిస్తు న్నట్లు నిర్వాహ కులు తెలిపారు. విశ్వ హిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో శౌ ర్య జాగరణ దివస్ సందర్భంగా ఈనెల 14వ తేది శనివారం సాయంత్రం 6:30 నింషాలకు చౌక్ బజార్లోని శ్రీ బసవ్వేశ్వదేవాలయందగ్గరసామూహిక హనుమాన్ చాలీస పారాయణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈపారాయణంలో హిందూ బంధువులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజవంతం చేయాలనీ కోరారు.

## 18 నుంచి 21 వరకు సీఎం కప్ బేస్ బాల్ జట్ల ఎంపిక

**నారాయణపేట జిల్లా ప్రతినిధిమేజర్ న్యూస్ :** సి ఎం కప్ బేస్ జట్ల ఎంపిక ఈనెల 18 నుండి 21 వరకు హైదరాబాద్ ఎల్బీ స్టేడియం లో జరిగే రాష్ట్రస్థాయి సీఎం కప్ 2024 లో పాల్గొనే నారాయణపేట్ జిల్లా బేజ్బాల్ బాల బాలికల జట్లను ఈనెల 13న ధన్వాడ మండల కేంద్రంలోని అప్పాజీ క్రీడా మైదానంలో ఎంపిక చేస్తున్నట్లు జిల్లా యువజన క్రీడల అధికారి శెట్టి వెంకటేష్ తెలిపారు. ఈ ఎంపికలో పాల్గొనాలనుకున్నవారు సీఎం కప్ 2024 కు వారి పేరును నమోదు చేసుకుని ఉన్నవారు ఉదయం 10 గంటలకు డా.రామ్మోహన్ గౌడ్ పిడి కి నివేదించాలని తెలిపారు. మిగతా వివరాలకు 998597907 చరవానికి సంప్రదించాలని సూచించరు.

## కోటకొండలో కొనసాగుతున్న సీఎం కప్ క్రీడలు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి న్యూస్ :** నారాయణపేట మండలం కోటకొండ గ్రామంలో రెండవ రోజు బుధవారం ఉస్సాంగ కొనసాగుతూ సీఎం కప్పు క్రీడా పోటీలు జరుగుతున్నాయి. ఈరోజు క్రీడల్లో కోటకొండ,బొమ్మను పాడు, కొల్లంపల్లి, చిన్న జట్రం, జాజాపూర్,అభంగ పూర్, తిరుమలపూర్ గ్రామాల విద్యార్థులు క్రీడల్లో పాల్గొని వారి నైపుణ్యాన్ని ప్రదర్శిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పి టి మాస్టర్ రమణ శ్రీధర్. స్కూల్ హెడ్మాస్టర్ సునిత. వైద్య బృందం డాక్టర్. హమీద్ మంజూర్. డాక్టర్ శృతి. డాక్టర్ శిరీష. ఆశ వర్కర్ జయ. గ్రామ ప్రజలు యువకులు పాల్గొన్నారు.

## శ్రీ సాయి సరస్వతి విద్యా మందిర్ పాఠశాల నందు సంపూర్ణ భగవద్గీత పారాయణం



**ధన్వాడ మేజర్ న్యూస్ :** గీతా జయంతి సందర్భంగా శ్రీ సాయి సరస్వతి మందిర్ నందు సంపూర్ణ భగవద్గీత పారాయణం చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి ప్రధాని వక్త రవీందర్ నాథ్ (భగవద్గీత ప్రచారక్) పాల్గొని విద్యార్థులకు గీత యొక్క ప్రాముఖ్యత భవిష్యత్తులో దాని యొక్క ఫలితాలు భగవద్గీతలోని ఇమిడి ఉన్న ప్రాపంచిక సంసారిక జీవితానికి అనువైనటువంటి అంశాలను తెలియజేసి భగవద్గీత ఉపనిషత్తుల సారాంశం అని ప్రబోధించారు. అన్ని సమస్యలకు పరిష్కారం భగవద్గీత అని ఉద్బోధించారు .ఇందులో పాఠశాల కరస్పాండెంట్ మరాటి నారాయణ ,హెడ్మాస్టర్ అన్నపూర్ణ ,అనిత, అఖిల ,అశ్విని, అంజలి, అనూష భారతి పాల్గొన్నారు.

# క్రీడలతో ఆరోగ్యం, యువత దురాలవాట్లకులోను కావద్దు

### - ప్రతి గ్రామంలోక్రీడా పరికరాలున్నాయి - రాష్ట్రస్థాయిలో ప్రతిభ చాటాలి
### - ముందుకు వస్తే శిక్షణ ఇప్పిస్తా - మహబూబ్‌నగర్ రూరల్ ఎంపీడీవో కరుణ శ్రీ





**పాలమూరు మేజర్ న్యూస్:** క్రీడలతో ఉల్లాసం, ఉత్సాహం వస్తుందని తద్వారా ఆరోగ్యంగా ఉండగలుగుతామని మహబూబ్ నగర్ రూరల్ ఎంపీడీవో కరుణ శ్రీ అన్నారు. బుధవారం మహబూబ్నగర్ రూరల్ మండల పరిధిలోని ధర్మాపూర్ ఎంజెపి గురుకుల పాఠశాలలో ఏర్పాటుచేసిన సీఎం కప్ -2024 టోర్నమెంట్ సెలక్షన్లో భాగంగా ఎంపీడీవో కరుణ శ్రీ ముఖ్యఅతిథిగా పాల్గొని ఎంఈఓ కృష్ణయ్యతో కలిసి వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. ఆటలాడటం వల్ల జ్ఞాపకశక్తి పెరుగుతుందని క్రీడల్లో ప్రతిభ చాటిన వారే ఉన్నత స్థానాల్లోనూ స్థిరపడే అవకాశం ఉంటుందన్నారు. చెడు అలవాట్లకు లోను కాకుండా గ్రామాల్లో ఉన్న క్రీడా ప్రాంగనాలను ఆటలకు వినియోగించు కోవాలన్నారు. ప్రతి గ్రామంలో క్రీడా






పరికరాలు ఉన్నాయని, ముందుకు వస్తే మరిన్ని క్రీడా పరికరాలు ఇవ్వడంతో పాటు ప్రత్యేక కోచ్ లను ఏర్పాటు చేస్తామన్నారు. మండల స్థాయితోపాటు జిల్లా స్థాయిలో గెలుపొంది రాష్ట్రస్థాయిలో ప్రతిభ చాటాలని సూచించారు. ఎంఈఓ కృష్ణయ్య మాట్లాడుతూ ఆటలు చదువు రెండు కళ్ళలాంటివని, తమకి ఇష్టమైన ఆటల్లో రాణిస్తే మంచి క్రీడాకారుడుగా గుర్తింపు తెచ్చుకోవచ్చన్నారు. రోజువారి సాధన ద్వారా క్రీడా నైపుణ్యం పెరుగుతుందని, శారీరక దారుఢ్యం పెరుగుతుందన్నారు. గెలుపు ఓటములు సమానంగా తీసుకొని ముందుకెళ్లాలని సూచించారు. రెండు రోజుల పాటు జరగనున్న పోటీల్లో కబడ్డీ, వాలీబాల్,కోకో, అథ్లెటిక్స్ ఉంటాయని మండలంలోని విద్యార్థులు, క్రీడాకారులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ధర్మాపూర్ ఎంజెపి గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ వెంకటరమణ, గాజులపేట కోడూరు ధర్మాపూర్ మణికొండ పాఠశాలల పీడీలు రామచందర్ రామ్మోహన్ డాక్టర్ చంద్రశేఖర్, శైలజ పీఈటీ శోభారాణి, వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మానసిక దృఢత్వానికి ఉల్లాసానికి క్రీడలు ఎంతో దోహదపడతాయి

### - సీఎం కప్ టోర్నీలో జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** విద్యార్థులు మానసిక దృఢత్వాన్ని, ఉల్లాసాన్ని పొందడానికి క్రీడలు ఎంతో ఉపకరిస్తాయని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. బుధవారం వనపర్తి మండల పరిధిలోని పెద్దగూడెం గ్రామంలోని ప్రభుత్వ జడ్పీ పాఠశాలలో సీఎం కప్ టోర్నీలో భాగంగా నిర్వహిస్తున్న మండల స్థాయి ఆటల పోటీలకు కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై, క్రీడలను ప్రారంభించారు. సీఎం కప్ టోర్నీలో భాగంగా గ్రామస్థాయిలో గెలిచి మండల స్థాయికి వచ్చిన విద్యార్థులను కలెక్టర్ అభినందించారు. క్రీడలను ప్రారంభించడానికి ముందు కలెక్టర్ విద్యార్థులతో కరచాలనం చేసి పలకరించారు. వాలీబాల్, ఖో ఖో ఆటలను కలెక్టర్ కాసేపు తిలకించారు. కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు మానసిక దృఢత్వాన్ని పొందడానికి, ఉల్లాసంగా ఉండడానికి క్రీడలు ఎంతో ఉపకరిస్తాయని చెప్పారు. సీఎం కప్ టోర్నమెంట్ లో భాగంగా వనపర్తి జిల్లా నుంచి రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థులు వెళ్లాలని సూచించారు. పోటీల్లో గెలుపోటములు సహజమని వాటిని అనుభవంగా తీసుకొని ఇంకా ముందుకు వెళ్లేందుకు ప్రయత్నించాలన్నారు. అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రారంభం కావాలి. జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల యాప్ సర్వే ప్రారంభం కావాలని కలెక్టర్ ఆదేశించారు. పెద్ద గూడెం, కడుకుంట్ల గ్రామాల్లో సర్వే జరుగుతున్న తీరును కలెక్టర్ పరిశీలించారు. సర్వేలో వివరాలను పొరపాట్లు లేకుండా నమోదు చేయాలని సూచించారు. యాప్ లో సాంకేతిక సమస్యలు ఏవైనా ఉంటే వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేయాలని సర్వేయర్లకు సూచించారు. జిల్లా యువజన క్రీడల అధికారి సుధీర్ రెడ్డి, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, తాసిల్దార్ రమేష్ రెడ్డి, ఎంపీడీవో, పాఠశాల అధ్యాపకులు, సిబ్బంది, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## సీఎంకప్ బహుమతులు స్పాన్సర్ చేసిన శ్రీహరి రాజు



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు బుధవారం రోజు మండల స్థాయి సీఎం కప్ పోటీలలో భాగంగా బాల బాలికలకు కబడ్డీ,కోకో,వాలీబాల్, రన్నింగ్ లను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎం ఈ ఓ హనుమంతు , జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు మండల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జి విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీరంగాపూర్ మండల ఎస్సై రామకృష్ణ, వనపర్తి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ మరియు శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు పాల్గొన్నారు. ఈ మండల స్థాయి సీఎం కప్ పోటీలకు శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు మరియు శేరుపల్లె చీర్ల నాగరాజు బహుమతులు స్పాన్సర్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీహరి రాజు మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో కూడా నైపుణ్యాన్ని పొందపరుస్తూ మన శ్రీరంగాపురం మండలం కు క్రీడలలో జిల్లా స్థాయి గుర్తింపు తీసుకురావాలని, ఇట్టి సీఎం కప్ బహుమతులలో మన శ్రీరంగాపురం మండలంనుండి ఏ జట్టు గెలిచినా ఆ జట్టుకు తను సొంత ఖర్చుతో బహుమతులు ప్రధానం చేస్తాను అని వారు మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఈఓ హనుమంతు, శ్రీరంగాపూర్ ఎస్సై ఎం రామకృష్ణ, శ్రీరంగాపూర్ ఎం పి ఓ రాజు, శ్రీరంగాపూర్ పంచాయతీ సెక్రెటరీ నందకిషోర్,జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్, శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ లిశ్రీహరి రాజు, మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి జే ఆశన్న, మాజీ ఎంపీటీసీ ఎల్లస్వామి, శ్రీరంగాపూర్ పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు పి శ్రీనివాసులు, శ్రీరంగాపూర్ పట్టణ అధ్యక్షులు బి గోవిందు, మండల సోషల్ మీడియా కన్వీనర్ రమేష్, కాంగ్రెస్ నాయకులు రాఘవేంద్ర, ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్ జె కురుమూర్తి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పి ఈ టి మధమ్మ మరియు పాఠశాల సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
గురువారం
12 డిసెంబరు 2024

## జోరుగా గ్రామాలలో బిజెపి నూతన కమిటీలు



**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండలం జంగంరెడ్డి పల్లె గ్రామంలో భారతీయ జనతా పార్టీ నరేందర్ మోడీ, ఎంపీ డికె అరుణ ఆదేశాల మేరకు భారతీయ జనతా పార్టీ సంక్షేమ పథకాలు వివరిస్తూ నర్వ మండల కమిటీల ఇంచార్జీలు కుర్వ సత్యం, రాంపురం నర్సిములు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, ఎలక్షన్లో గెలుపు లక్ష్యంగా పనిచేయాలని నూతన బూత్ కమిటీ వేయడం జరిగింది. బూత్ అధ్యక్షులుగా %దీ% బస్వరాజ్, ప్రధాన కార్యదర్శిగా కావాలి వెంకటయ్య, లాభర్తీ ప్రముకు హోటల్ ఆంజనేయులు, మన్ కీ బాత్ ప్రముకు బోయ ఆంజనేయులు, వాట్సాప్ గ్రూప్ ప్రముఖ ఉండేకోడ్ మూర్తి, బిఎల్ఎ 2 కావాలి నవీన్ కుమార్, మెంబర్లుగా గంగాధర్, బోయ కావాలి, శ్రీనివాసులు, %ణ%. శశికుమార్, %ణ%. శేఖర్, %వీ%. శేఖర్, %వీ%. చందు తో కమిటీ వేయడం జరిగింది. బూత్ నూతన అధ్యక్షులను ప్రధాన కార్యదర్శిలను మండల ఇంచార్జ్ కురువ సత్యం సన్మానించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు వావిల్లా నరేందర్ రెడ్డి, మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు బోయ కృష్ణయ్య. జంగంరెడ్డి పల్లె బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాహనలను తనిఖీ నిర్వహించిన ఎస్సై



**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండల కేంద్రంలో రహదారిపై స్థానిక ఎస్సై కురుమయ్య ఆధ్వర్యంలో బుధవారం వెహికిల్ చెకింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎలాంటి పత్రాలు లేకుండా వాహనాలు నడపకూడదని నంబర్ ప్లేట్ లేని వాహనాలను,ట్యాంపరింగ్ చేసిన,సగం నంబర్ ప్లేట్ కలిగి ఉన్న వాహనదారులపై క్రిమినల్ కేసులు తప్పవని హెచ్చరించారు. తప్పనిసరి హెల్మెట్ ధరించాలని మద్యం తాగి వాహనాలు నడిపితే ఇతరుల ప్రాణాలకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందన్నారు. మైనర్లు వాహనాలు నడిపి ఏదైనా ప్రమాదం జరిగినట్లయితే క్రిమినల్ కేసులు తప్పవని ఎస్సై అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందించిన తోటి గ్రామ స్నేహితులు



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని యల్సన్ పల్లి గ్రామానికి చెందిన గూరు హన్మంతు ఇటీవల అనారోగ్యంతో మరణించాడు. వారి కుటుంబానికి తమ వంతుగా పదహారు వేల అయిదు వందల రూపాయలు ఆర్థిక సహాయం అందించి,వారి కుటుంబానికి భరోసా కల్పించిన గ్రామ యువత .ఈ కార్యక్రమ%శీ%లో బిసి జాగృతి సేన ఉపాధ్యక్షులు గణేష్,నాయకులు బస్వరాజు, కాశప్ప, హన్మంతు, సుదర్శన్, రవి, శ్రీనివాస్, అశోక్ , వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న బిఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు ఎస్.రాజేందర్ రెడ్డి సతీమణి స్వాతి రెడ్డి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలో 8వ వార్డు కౌన్సిలర్ శ్రీరీష చెన్నారెడ్డి మిల్లెట్ వరల్డ్ ఆర్గానిక్ నేచురల్ ఫుడ్ స్టోర్ ను బుధవారం యస్.స్వాతి రాజేందర్ రెడ్డి ప్రారంభించారుఅనంతరం మరికల్ మండలం అప్పంపల్లి గ్రామములో సంజనోళ్ళ రాజేందర్ రెడ్డికూతురు వివాహ ములో పాల్గొని నారాయణపేట మండలం భైరంకొండ గ్రామములో చాపలి రామచందర్ కుమారుని వివాహములో, మేకహనుమాన్ తాండలోని అంగోత్ రవినాయక్ కుమారుని వివాహములో, నారాయణపేట పట్టణములో దస్నామ్ హంసరాజ్ కూతురు వివాహములో పాల్గొని వధూవరులను ఆశీర్వదించరు.

# సమగ్ర శిక్ష ఉద్యోగులతో చర్చలు విఫలం

## - సమ్మె యథాతథం సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం

**చిన్నచింతకుంట, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘంతో సమగ్ర శిక్ష రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్, పాఠశాల విద్యాశాఖ సంచాలకులు ఈవి నరసింహారెడ్డి జరిపిన చర్చలు విఫలమయ్యాయి. దీంతో సమ్మెను యథాతథంగా కొనసాగిస్తున్నట్టు సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ప్రకటించింది. మంగళవారం హైదరాబాద్‌లోని పాఠశాల విద్యాశాఖ సంచాలకుల కార్యాలయంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం నాయకులతో సమగ్ర శిక్ష రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్, పాఠశాల విద్యాశాఖ సంచాలకులు ఈవి నరసింహారెడ్డి చర్చలు జరిపారు. నాయకులు పలు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలనీ, పాఠశాల విద్యాశాఖలో విలీనం చేసి మినిమం టైంస్కేల్ (ఎంటీఎస్) ఇవ్వాలనీ, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలనీ, ఉద్యోగి మరణిస్తే ఆ కుటుంబానికి రూ.10 ఎక్స్‌గ్రేషియా చెల్లించాలనీ, ఉద్యోగ విరమణ తర్వాత పెన్షన్ సౌకర్యం కల్పించాలనీ, ప్రసూతి సెలవులు ఇవ్వాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి ఆ డిమాండ్లను తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ప్రసూతి సెలవులు కల్పిస్తామనీ, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించేందుకు ఆర్థిక శాఖతో సంప్రదిస్తామని నరసింహారెడ్డి చెప్పారు. రెగ్యులరైజ్ అంశానికి సంబంధించి హైకోర్టు తీర్పు నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు. ఎంటీఎస్‌పై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మెను విరమించాలనీ, విధులకు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. అయితే డిమాండ్ల పరిష్కారానికి సంబంధించి నిర్దిష్ట కాలపరిమితి విధించాలనీ, లిఖిత పూర్వకంగా హామీ ఇవ్వాలని ఆ సంఘం నాయకులు డైరెక్టర్‌ను కోరారు. దానికి ఆయన నిరాకరించారు. దీంతో సమ్మె యథాతథంగా కొనసాగుతుందని సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దుండిగల్ యాదగిరి, ప్రధాన కార్యదర్శి ఝాన్సీ సౌజన్య ప్రకటించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అదనపు సంచాలకులు లింగయ్య, సమగ్ర శిక్ష జాయింట్ డైరెక్టర్ పి రాజీవ్, డీసీడీవో శిరీష, పీఆర్టీయూటీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి పుల్లం దామోదర్‌రెడ్డి, పీఆర్టీయూ తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షులు హర్షవర్ధన్‌రెడ్డి, అధ్యక్షులు ఉమాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి పర్వతి సత్యనారాయణ, సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ అనిల్ చారి, కోశాధికారి దుర్గం శ్రీనివాస్, అసోసియేట్ ప్రెసిడెంట్ సురేందర్, నాయకులు కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## దుంపాయి కుంటలో లబ్ధిదారులకు ఇళ్ల స్థలాల హద్దులు చూపించాలి



**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మున్సిపాలిటీ లోని దుంపాయి కుంట ప్రభుత్వ స్థలంలో నిరుపేదలందరికీ ఇళ్ల స్థలాల హద్దులను చూపించాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బాల్య నాయక్ డిమాండ్ చేశారు. బుధవారం అమరచింత మున్సిపాలిటీ లోని దుంపాయి కుంటలో గుడిసె వాసులతో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్య నాయక్ మాట్లాడుతూ 1997లో ప్రభుత్వ స్థలం సర్వే నంబర్ 586, 587 లలో అప్పట్లో ఇల్లు లేని నిరుపేదలకు ఇండ్ల స్థలాల పట్టాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. అప్పటినుంచి నేటి వరకు ప్రభుత్వ అధికారులు లబ్ధిదారులకు ఇళ్ల స్థలాల హద్దులను చూపించకుండా నిర్లక్ష్యం చేశారని ఆయన ఆందోళన చెందారు. 2022 సంవత్సరంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో లబ్ధిదారులందరికీ ఇళ్లస్థలాల హద్దులను చూపించాలని డిమాండ్ చేస్తూ ఆందోళనలు, రాస్తారోకోలు, నిరసన కార్యక్రమాలు నిర్వహించిన ప్రభుత్వ అధికారులు ఏమాత్రం స్పందించడం లేదని ఆయన విచారం వ్యక్తం చేశారు. ఆ ప్రాంతంలోని ఇళ్ల స్థలాల పట్టాలు పొందిన లబ్ధిదారులు నివాసం ఏర్పాటు చేసుకుని జీవనం సాగిస్తున్నారని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం కూడా హద్దులను చూపించకుండా జాప్యం చేశారని బాల్య నాయక్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి జోక్యం చేసుకొని తక్షణమే లబ్ధిదారులందరికీ ఇళ్ల స్థలాల హద్దుల ఏర్పాట్లను చేసి ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఇండ్లు నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి జీఎస్ గోపి, మండల నాయకులు బి. వెంకటేష్, ఆర్ ఎన్. రమేష్, అనంతమ్మ, మాణిక్యమ్మ, సరోజ, శ్రీనివాసులు, కురుమన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గీతా జయంతి వేడుకలు



**మక్తల్ మేజర్ న్యూస్ :** ప్రపంచ మానవాళికి ఆదర్శనీయమైన, పూజనీయమైన గ్రంథం భగవద్గీత అని విశ్వహిందూ పరిషత్ ఉమ్మడి జిల్లా సహాయ కార్యదర్శి వి. భీమ్ రెడ్డి అన్నారు. పట్టణంలోని శ్రీ సత్య సాయి మందిరంలో విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ఘనంగా గీతా జయంతి వేడుకలు నిర్వహించారు. భగవద్గీత గ్రంథమునకు, గీతను ఉపదేశిస్తున్న శ్రీకృష్ణుని, అర్జునుని చిత్రపటమునకు ఘనంగా పూజలు నిర్వహించి శ్లోకాలు ఆలపించారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ ఉమ్మడి జిల్లా సహాయ కార్యదర్శి వి. భీమ్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ మానవాళికి ఆదర్శనీయము, పూజనీయమైన గ్రంథము, భగవద్గీత అని, సాక్షాత్తు శ్రీకృష్ణ భగవానుడు అర్జునునికి చెప్పినవి మాటలు కావని అవి భగవాన్ శ్రీకృష్ణుడు చెప్పిన జ్ఞాన గుళికలని అన్నారు. మానవ జీవితాదర్శమంతయు ఒక్క క్షణంలో శ్రీకృష్ణ పరమాత్మ ద్వారా తెలిపివేయబడినదని అన్నారు. ఉపనిషత్తులనే తోటలో నుండి ఆధ్యాత్మిక సత్యములనే పుష్పములను ఏర్చి కూర్చిన మాలయే భగవద్గీత అని, దైవత్వాన్ని పొందిన మొట్టమొదటి ధార్మిక గ్రంథం భగవద్గీత అన్నారు. భగవద్గీత పఠనం కర్తవ్య నిర్వహణకు, పాప హరణకు మార్గం అని. ప్రతి మనిషి ప్రస్తుతము ఉన్న స్థితి నుండి ఉన్నతమైన స్థితికి తీసుకుపోవడానికి భగవద్గీత తోడ్పడుతుందని అన్నారు. ప్రపంచ మానవాళికి ఈరోజు భగవద్గీతను శ్రీకృష్ణుడు అర్జునుడికి ఉపదేశించిన రోజు అని, ప్రపంచంలో ఏ గ్రంథాలకు లేని జయంతిని జరుపుకునే గ్రంథం కేవలం భగవద్గీత అని,అన్నారు. స్వామి వివేకానంద, మహాత్మా గాంధీ, బాలగంగాధర్ తిలక్, అరవింద యోగి, ఆచార్య వినోబాభావే, ఏపీజే అబ్దుల్ కలాం వంటి ఎందరో మహనీయులు భగవద్గీతను అనుసరించి చరితార్థులు అయ్యారని అన్నారు. విద్యార్థులు చిన్ననాటి నుండే భగవద్గీత శ్లోకాలను పఠించడం వల్ల ఉత్తమమైన వ్యక్తిత్వం, క్రమశిక్షణ, నైతిక విలువలు, ఆధ్యాత్మిక చింతన, దైవభక్తి పెంపొందుతాయని అన్నారు. అనంతరం గీతా జయంతి సందర్భంగా భగవద్గీత కంఠస్థ పోటీలలో గెలుపొందిన వివిధ పాఠశాలల విద్యార్థులు అందరికీ బహుమతులు, ప్రశంసా పత్రాలు, భగవద్గీత పుస్తకాలు అందజేసి అభినందించారు. రాష్ట్రస్థాయి భగవద్గీత కంఠస్థ పోటీలలో అత్యంత ప్రతిభ కనపరిచి బహుమతి పొందిన ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి బండారి హరికుమార్ ను సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ధర్మ ప్రచార ప్రముఖ్ జుట్ల హనుమంతు, బజరంగ్ దళ్ జిల్లా సాప్తాయిక్ మిలన్ ప్రముఖ్ పసుపుల భీమేష్, ప్రఖండ ప్రముఖ్ బి.రాహుల్ డి. భాస్కర్ రెడ్డి, కురుమయ్య, మూర్తి, రామాంజనేయులు, అక్షయ్ నాగరాజు, నందీశ్,శ్రీ మలయాళ స్వామి భక్త బృందం సభ్యులు కొలిమి రాములు, మనసాని వెంకటేష్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## షరతులు లేకుండా 2 లక్షల రుణమాఫీ చేయాలి-బి కే ఎస్




**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఎలాంటి షరతులు లేకుండా ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 2లక్షల రుణమాఫీ చేయాలని రాష్ట్ర నాయకుడు వెంకోబా డిమాండ్ చేశారు.బుధవారం భారతీయ కిసాన్ సంఘం నారాయణపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా లోని వివిధ మండలల అధ్యక్షులు పాల్గొని రైతంగా సమస్యలపై చర్చించారు. ఈ సమావేశంలో రెండు లక్షల రుణమాఫీ కానీ రైతులకు వెంటనే ఎలాంటి షరతులు లేకుండా మాఫీ చేయాలని, అలాగే రైతు భరోసా డబ్బులు వేయాలని, రైతులు ధరణి సమస్యలపై తమ యొక్క భూ సమస్యలను మీ సేవలో అప్లికేషన్ పెట్టిన కూడా కొన్ని నెలల అయినా కూడా పరిష్కారం కావడం లేదునీ పేర్కొన్నారు. రైతులు చాలా ఆందోళన చెందుతు న్నారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకోబాగారు, జిల్లా అధ్యక్షులు కావలి వెంకటేష్ , జిల్లా ఉపాధ్యక్షులు శరణమయ్య స్వామి, ఎస్ బాలప్ప, జిల్లా కార్యదర్శి అనంతరెడ్డి, సహ కార్యదర్శులు మల్లికార్జున్, మైపాల్ రెడ్డి, రెవెన్యూ ప్రమోక్ ప్రభు మిస్కిన్, జిల్లా కోశాధికారి రంగారెడ్డి, నారాయణపేట పట్టణ అధ్యక్షులు ఆకుల వెంకటప్ప, తంగా విశ్వనాథ్ రెడ్డి, గొడుగు లక్ష్మీనారాయణ, రాము, నారాయణపేట మండల అధ్యక్షులు శ్రీనివాస్, దామరగిద్ద మండల అధ్యక్షులు సుభాష్, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని 12న చలో హైదరాబాద్ -సీఐటీయూ



**పాలమూరు మేజర్‌న్యూస్:** అంగన్వాడీ వర్కర్ల సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ గురువారం చలో హైదరాబాద్ చేపట్టాను న్నామని సిఐటి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.కురుమూర్తి ఆధ్వర్యంలో బుధవారం డి డబ్బులు ఓ జరీనా బేగంకు వినతిపత్రం జేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని స్కీం వర్కర్లకు, అసంఘటిత కార్మికులకు కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో 18000 వేల జీతం ఇస్తామని, పర్మనెంట్ చేస్తామని ,అంగన్వాడీలకు పిఎఫ్, ఈఎస్ఐ, బోనసు, గ్రాటివిటీ, పెన్షన్ సౌకర్యాలు కల్పిస్తామని చెప్పి అమలు చేయడం లేదని తెలిపారు. అంత్యక్రియలకు 50 వేలు ,ప్రమాద బీమా 10 లక్షలు, రిటైర్మెంట్ బెనిఫిట్ టీచర్లకు రెండు లక్షలు హెల్పర్లకు లక్ష రూపాయలు ఇస్తామన్న వాగ్దానం అమలు చేయలేదని, నెలల తరబడి పెండింగ్‌లో ఉన్న జీతాలు తక్షణమే చెల్లించాలని డిమాండ్ల సాధన కోసం పోరాటం చేస్తున్నామన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో జహంగీర్,సరోజ ఉన్నారు.

## సిపిఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి.
## సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. ఆంజనేయులు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** సిపిఎం జిల్లా మూడవ మహాసభలు అచ్చంపేట పట్టణంలో డిసెంబర్ 14 ,15వ తేదీలలో జరుగుతున్నాయని మహాసభలకు కార్మికులు, కర్షకులు, రైతులు, మహిళలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. ఆంజనేయులు తెలిపారు. మహాసభల సందర్భంగా కల్వకుర్తి మండలం లోని లింగసానిపల్లి గ్రామంలో మహాసభల పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ప్రజలు రైతులు, కార్మికులు, కర్షకులు విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న పార్టీ సిపిఎం పార్టీఎల్లప్పుడూ ప్రజలకు ఎర్రజెండా అండగా ఉంటుందన్నారు, అచ్చంపేట లో జరిగే మహాసభల సందర్భంగా సిపిఎం పార్టీ జాతీయ నాయకులు బివి. రాఘవులు అదే విధంగా ప్రజాకవి గోరటి వెంకన్న హాజరవుతున్నారని అన్నారు. 14 వ తేదీన వేలాది మందితో జరిగే ప్రదర్శనలో ప్రజలంతా పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా కన్వీనర్ బొల్లెజగన్ సిఐటియు మండల నాయకులు అర్జున్, శంకర్, నాగేంద్రం, నరసింహ తదితరులు ఉన్నారు.

### టిఆర్ఎస్ కార్యకర్త వివాహానికి హాజరైన సింగిరెడ్డి వాసంతి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాల్పేట మండలం బుద్ధారం గ్రామంలోని టిఆర్ఎస్ కార్యకర్త శంకర్ గౌడ్ వివాహానికి మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి సతీమణి వాసంతి హాజరై దంపతులను ఆశీర్వదించారు ఆమె వెంట నాయకులు శ్రావణ్ కుమార్ ఆర్య నాయక్ వెంకటయ్య శేఖర్ గౌడ్, శివకుమార్ లక్ష్మయ్య అమర్నాథ్ వెంకటేష్ కుర్మయ్య గోపాల్ శ్రీనివాసులు అర్జునయ్య శీను తదితరులున్నారు.

## పెళ్లికి హాజరైన ప్రముఖులు



**నవాబుపేట్ మేజర్ న్యూస్: మండ**ల పరిధిలోని పోమాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కొందుటి నరేష్ తమ్ముని వివాహానికి మండల పిఏసీఎస్ చైర్మన్ మడేమోని నరసింహులు, ఎఎంసి చైర్మన్ హరలింగం ,కాంగ్రెస్ పార్టీ టిపిసిసి అధికార ప్రతినిధి జహీర్అక్తర్, డిసిసి జనరల్ సెక్రెటరీ బంగ్లా రవీందర్ రెడ్డి,రాష్ట్ర మత్స్యశాఖ సెక్రటరీ కోట్ల రాజేష్,కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మైనుదిన్,జిల్లా పాడి పారిశ్రామిక సంఘం అధ్యక్షులు రాజ్ కుమార్,మండల బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ప్రతాప్,మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీహరి,మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు అజర్అలీ,యన్మన్ గండ్ల లక్ష్మయ్య, మండల మాజీ యూత్ ప్రెసిడెంట్ రాజశేఖర్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకటేష్ యాదవ్ బంక వెంకటయ్య, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అంజన్ యాదవ్, మణికంఠ, తిరుపతయ్య, మరికంటి నరసింహులు తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## గద్వాలలో పరిశ్రమలు ఏర్పాటు చేయండి



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** హైదరాబాద్ లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో పరిశ్రమలు, కమర్స్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ శాఖల మంత్రివర్యులు దుద్దిల్లా శ్రీధర్ బాబును గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గద్వాల నియోజకవర్గంలో పరిశ్రమలు ఏర్పాటు చేయాలని, మా ప్రాంతం అన్ని విధాలుగా అనుకూలంగా మూడు రాష్ట్రాలకు కూడలిగా ఉందని, మానవ వనరులు పుష్కళంగా ఉన్నాయని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు.

## టీఎస్ మెస జిల్లా సర్వసభ్య సమావేశం




**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** గద్వాల జిల్లా కేంద్రంలోని చెన్నకేశవ సంగల పార్క్ బాక్స్ క్రికెట్ స్టేడియంలో టీఎస్ మెస జిల్లా సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర మైనార్టీ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా పనిచేసిన షేక్ బషీర్ అహ్మద్ ను స్టేట్ కౌన్సిల్ మెంబర్‌గా ఎన్నుకున్నారు. జిల్లా ప్రెసిడెంట్‌గా మహమ్మద్ బషీర్అహ్మద్‌ను, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా షేక్ నదీమ్, వైస్ ప్రెసిడెంట్ గా ఎస్ జహురుద్దీన్, మహమ్మద్ కాజా పాషా, జాయింట్ సెక్రటరీగా మహమ్మద్ రఫీ, మహమ్మద్ మస్తాన్ వలి , ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎండి షేక్షావలి, రిజ్వాన, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీగా కపిల్ హైమద్ ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ మెస జోగులాంబ గద్వాల జిల్లా అసోసియేషన్ సభ్యులు, టీఎన్జీవోస్ రాష్ట్ర కార్యదర్శి ఎన్. భీమన్న, టీఎన్జీవోజిల్లా అధ్యక్షుడు నాగార్జున్ గౌడ్ , కోశాధికారి విష్ణు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన న్యాయవాదుల బృందం



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** జిల్లా కోర్టు సముదాయ నిర్మాణ స్థలాన్ని ఎంపిక చేసే విషయంలో గద్వాల బార్ అసోసియేషన్ ప్రతినిధులు ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహరెడ్డి ని కలిశారు. అధ్యక్ష, కార్యదర్శులు రఘురామి రెడ్డి, షఫీ ఉల్లాల అద్వర్యంలోని ప్రతినిధుల బృందం బుధవారం ఈ మేరకు వినతిపత్రాన్ని అందజేశారు. అంతకన్నా ముందు జిల్లా న్యాయస్థానం కోసం పూడురు శివారులో కేటాయించిన స్థలాన్ని రద్దు చేసి పిజెపి క్యాంపులోనే స్థలంకేటాయింపు జరిగేలా చూడాలన్నారు. పూడురు శివారులో నిర్మాణం జరిగితే న్యాయవాదులు, ప్రజలు, కక్షిదారులకు ఏర్పడే ఇబ్బందులను ఎమ్మెల్యే ముందు ఉంచారు. దీనితో న్యాయవాదుల విజ్ఞప్తిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ పిజెపి కాలనీలోనే స్థలం కేటాయించడానికి కృషి చేస్తానన్నారు. వచ్చే శనివారం కలెక్టరేట్ వద్ద మిగిలి ఉన్న స్థలంతో పాటు మెడికల్ కాలేజీ వద్ద మిగిలి ఉన్న స్థలాన్ని చూద్దామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బార్ కౌన్సిల్ మెంబర్ కొండారెడ్డి, సీనియర్ న్యాయవాదులు, మనోహర్, ఇస్మాయిల్, శ్రీకాంత్ ఖాజమైనుద్దిన్, కృష్ణా రెడ్డి, ఆనంద్ రావు, రాజశేఖర్ రెడ్డి, నరసింహులు, వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బసవన్న చౌరస్తా పోస్టర్ ఆవిష్కరణ



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి చేతుల మీదుగా బసవన్న చౌరస్తా పోస్టర్ ఆవిష్కరించారు. ఈ నెల 15న ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మురళి, సాయి శ్యామ్ రెడ్డి, మాజీ ఎంపీపీ విజయ్, నాయకులు, మోబిన్, శేఖర్ రెడ్డి రత్నం రెడ్డి, పూడూరు చిన్నయ్య, వీరేష్, యువ వైస్ ప్రెసిడెంట్ యెగి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కంపచెట్ల తొలగింపు
## - కలెక్టర్ ఆదేశాలతో అధికారుల స్పందన

**అలంపూర్ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మానవపాడు మండలం జల్లాపురం గ్రామం నుండి బోరావెల్లి కి వెళ్లే ప్రధాన రోడ్డు రహదారి మార్గంలో ఇరు ప్రక్కల కంప చెట్లు ఏపుగా పెరగడంతో మూల మలుపుల వద్ద ఎదుట మొదట చిన్న పెద్ద స్కూల్ బస్సులు ఆటోలు రెండు చక్రాల వాహన దారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇట్టి సమస్యను గతంలో అధికారుల దృష్టికి వచ్చినా మండల గ్రామ ప్రభుత్వ అధికారులు స్పందించకుండ నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నట్లు ఉండటంతో. ఇదే గ్రామానికి చెందిన ఇద్దరు సామాజిక కార్యకర్తలు సోమవారం రోజునా ప్రజావానిలో అడిషనల్ కలెక్టర్ కి కంపచెట్ల సమస్యపైన వినతి పత్రం అందజేశారు. కలెక్టర్ , డిపిఒ కి ,ఆదేశాలు జారీ చేయడంతో బుధవారం మండల గ్రామ అధికారి ఎంపిడిఓ భాస్కర్ , శ్రీధర్ రెడ్డి జేసిబితో పూర్తిగా కంపచెట్ల మొద్దులను తొలగించడతో జల్లాపురం బొరవేల్లి గ్రామస్తులు వాహన దారులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బొరెడ్డి రామ్ ప్రసాద్ రెడ్డి , శాంతకుమార్ ,నాయిక మహేష్ పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ : డీసీసీ ఉపాధ్యకుడు జూపల్లి వెంకటయ్యయాదవ్



**చారకొండ :** ముఖ్యమంత్రి సీఎంఆర్ఎఫ్ నీరు పేదలకు వరం లాంటిదని డీసీసీ ఉపాధ్యక్షుడు జూపల్లి వెంకటయ్యయాదవ్ అన్నారు. మండలంలోని జూపల్లి గ్రామానికి చెందిన ముగ్గురు అనారోగ్యంతో బాధపడుతూ హైదరబా ద్‌లోని ఓప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందారు. వారు సీఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేసుకోవడంతో కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారయణరెడ్డి సహకారంతో లబ్దిదారులకు మంజూరైనచెక్కులను లబ్దిదారులు చింతకుంట్ల లక్కమ్మకు రూ.40 వేలు, కడారి స్వాతికి రూ.27 వేలు, చింతకుంట్ల శ్రీశైలం రూ.60 వేలు వెంకటయ్యయాదవ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో కల్వకుర్తి మార్కెట్ కమిటీ డైరక్టర్ ముస్తఫా ముజ్జు బాయ్ , నాయకులు మాజీ వార్డ్ మెంబర్ రాంచంద్రి తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల పోరాటానికి ఆల్ మేవా సంపూర్ణ మద్దతు



**పాలమూరు మేజర్ న్యూస్:** తమ హక్కుల సాధన కోసం నిరవధిక సమ్మె చేస్తున్న తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగస్తుల పోరాటానికి తెలంగాణ ఆల్ మీవా సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ ఫరూక్ హుస్సేన్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ధర్నా చౌక్ వద్ద సమగ్ర శిక్ష ఉద్యోగులు చేపట్టిన ధర్నా శిబిరాన్ని సందర్శించి ప్రసంగించారు. 17ఏళ్ళుగా అన్నివిధాలుగా నష్టపోయిన సమగ్ర శిక్షణ ఉద్యోగస్తులను ప్రభుత్వం ఆదుకోవాలని, ఎన్నికల ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం టైం స్కేల్ తో పాటు రెగ్యులర్ చేయాలని,మహిళలకు ప్రసూతి సెలవులు ఇవ్వాలని,అంత్య క్రియల ఖర్చులకు 10వేలు ఇవ్వాలని, సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరారు.

## విద్యార్థినీలకు నాణ్యమైన భోజనం అందించాలి
## - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి





**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** విద్యార్థినిలకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు. బుధవారం జడ్చర్ల పట్టణంలోని తెలంగాణా సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థులకు వండిన మధ్యాహ్న భోజనంలో మాడి పోయిన అన్నం వడ్డించడం గమనించి జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు అందించే ఆహారం విషయంలో ఎటువంటి అజాగ్రత్త,నిర్లక్ష్యం వహించిన కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. వంట గది, స్టోర్‌రూం పరిశీలించారు.వంట గది పరిశు భ్రంగా ఉంచు కోవాలని ఆదేశించారు.జిల్లా కలెక్టర్ విద్యార్థిని లతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.విద్యార్థిని లతో మాట్లాడి ఆహారం,బోధన గురించి తెలుసుకున్నారు.

## దళిత హక్కుల సాధనకై ఉద్యమించాలి



**అమరచింత, మేజర్ న్యూస్:** దళితుల హక్కుల సాధనకై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రవీందర్, మసప్ప లు పిలుపునిచ్చారు. బుధవారం అమరచింత మున్సిపాలిటీ లోని అంబేద్కర్ భవనంలో డి హెచ్ పి ఎస్ ఆధ్వర్యంలో దళితుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ దళితులను రాజకీయంగా, ఆర్థికంగా సామాజికంగా ఎదగాలని కోరారు. దళితుల హక్కుల పరిరక్షణ కొరకు ప్రభుత్వాలను నిలదీసేందుకు అందరూ చైతన్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఎస్సీ సబ్ ప్లాన్ ను రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని ప్రభుత్వానికి ఆయన డిమాండ్ చేశారు. దళితుల అభివృద్ధికి కేటాయిస్తున్న నిధులను దారిమలించకుండా స్వయం ఉపాధి పథకాల ద్వారా దళితులకు అందే టట్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కుల హత్యలు విచ్చలవిధిగా జరుగుతున్న ప్రభుత్వం వాటిని నివారించేటట్లు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రవీందర్ ప్రభుత్వానికి కోరారు. అనంతరం పట్టణ డిహెచ్పిఎస్ నూతన కమిటీని ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. అధ్యక్షులుగా కే. రామచందర్, ఉపాధ్యక్షులుగా కె. రాజేష్, కార్యదర్శిగా దీన్ కుమార్, సహ కార్యదర్శిగా ఇజ్రాయిల్, కోశాధికారిగా సౌలు తో పాటు పదిమంది కమిటీ సభ్యులను ఎన్నుకున్నట్లు తెలిపారు కమిటీ సలహాదారులు ఎస్. శ్యాంసుందర్, గౌరవ అధ్యక్షులుగా ఏ. భాస్కర్ లను ఎన్నుకున్నట్లు తెలిపారు.

## కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి బిజెపి మండల అధ్యక్షుడు కే హరీష్.



**అమరచింత, మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి బిజెపి బలోపేతంకై కృషిచేయాలని బిజెపి మండల అధ్యక్షుడు కే. హరీష్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బుధవారం అమరచింత మండల పరిధిలోని నాగల్ కడుమూరులో బిజెపి గ్రామస్థాయి బూత్ కమిటీ ఎన్నిక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హరీష్ మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ రైతులకు ఇస్తున్న 6 వేల రూపాయల కిసాన్ సామాన్ పథకం, ఎరువులపై సబ్సిడీ, పంటల బీమా పథకం, పి ఎం జె బి వై, పీఎం ఎస్బిఐ వై ముద్ర లోన్, విశ్వ విశ్వకర్మ లోన్, మహిళా సాధికారిత లోన్, అటల్ పింఛన్, సుకన్య యోజన లాంటి అనేక సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి పాలన సాగిస్తున్నారని ఆయన దుయ్యబట్టారు, రాష్ట్ర ప్రభుత్వ హామీల వైఫల్యాలను ఎండగడుతూ ఉద్యమాలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం బూత్ స్థాయి 248 బూత్ కమిటీ నూతన అధ్యక్షులుగా నూరగంటి మహేష్, ఉపాధ్యక్షులుగా నరేష్, 249 బూతు కమిటీ నూతన అధ్యక్షులుగా రామకృష్ణ, ఉపాధ్యక్షులుగా సతీషులను ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు వీరేష్, వెంకట రాములు, రంగారెడ్డి, మల్లేష్, కృష్ణ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కౌకుంట్ల మండల ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక అధ్యక్షులుగా వెంకటగిరి.విజయ్ ప్రతాప్



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** కౌకుంట్ల మండల కేంద్రంలోని మంగళవారం బుధవారం నాడు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు దొబ్బలి ఆంజనేయులు వారి ఆధ్వర్యంలో కౌకుంట్ల మండల ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ అధ్యక్షులుగా వెంకటగిరి విజయ ప్రతాప్ నిర్వహించగా ఉపాధ్యక్షులు :ప్రధాన కార్యదర్శి .బుర్రగల్ల బల్ రాజు ముచింతల ఉపాధ్యక్షులు:సంగపగా కళనాగన్న ,శాంతయ్య,నరేందర్ పుట్టపల్లి,అశోక్ పుట్టపల్లి, యువ అధ్యక్షులు :పల్లా చంద్ర బాబు కౌకుంట్ల, సమయ కార్యదర్శులు:వెంకట స్వామి,ముంచింతల,ఇప్ప మన్నెంకొండ,జెల్లీ మన్నెం కౌకుంట్ల, గౌరవ అధ్యక్షులు :జగన్నాథ్ కార్యవర్గ సభ్యులు:సంగపగా ఆంజనేయులు రేకుళంపల్లి,దొబ్బలి ఆంజనేయులు,పుట్టపల్లి, జాయింట్ సెక్రటరీ:శ్రీను పేరూర్, కార్యవర్గ సభ్యులు:సిరిగిరి వెంకటేష్, సిరిగిరిగోపాల్ ,సాంగపాగా శ్రీనివాస్ ,విడిగిండ బుచ్చన్న,రామకృష్ణ బైండ్ల,సాంగ పగ బాలు,పోనకంటి వెంకటయ్య, ఇలా పైన తెలిపిన వారి పేర్లు అందరిని ఎన్నుకోవడం జరిగిందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో. దేవరకద్ర అంబేద్కర్ సంఘం అధ్యక్షులు రాజు.మరియు గడ్డమీది రాజు,జగన్, పెంటన్న,కౌకుంట్ల మండల మాదిగ నాయకులు, పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రారంభం



**నవాబుపేట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కాకర్లపహాడ్ గ్రామంలో నిన్న బుధవారం ఇంటింటి ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రారంభమైంది. ఈకార్యక్రమానికి ఇద్దరమ్మా ఇండ్ల కమిటీ మెంబర్లు,జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మైనుద్దీన్,ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# గ్రూప్ 2 పరీక్ష రాసేందుకు నిర్ణీత సమయానికి నిమిషం ఆలస్యమైనా లోపలికి అనుమతి ఉండదు

### - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** డిసెంబర్ 15, 16 ఆదివారం, సోమవారం నిర్వహించనున్న గ్రూప్ 2 పరీక్షలను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం మధ్యాహ్నం కలక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లుతో కలిసి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలక్టర్ వివరిస్తూ ఉదయం 10 నుండి 12.30 వరకు, మధ్యాహ్నం 3 నుండి 5.30 వరకు నిర్వహించే గ్రూప్ 2 పరీక్ష రాసేందుకు అభ్యర్థులు నిర్ణీత సమయం అంటే ఉదయం 9.30 మధ్యాహ్నం అయితే 2.30 కి నిమిషం ఆలస్యమైనా లోపలికి అనుమతి ఉండదని తెలియజేశారు. విద్యార్థులు ఈ విషయాన్ని అర్థంచేసుకుని పాటించాలని కోరారు. అదేవిధంగా పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు 12 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదో ఒక కార్డు ఒరిజినల్ గుర్తింపు కార్డు మాత్రమే తీసుకొని రావాలని కలర్ జీరాక్స్ కాపీ తెచ్చిన చెల్లదని తెలియజేశారు.విద్యార్థులు బ్లూ లేదా బ్లాక్ పాయింట్ పెన్ను, హాల్ టికెట్, ఏదైనా గుర్తింపు కార్డు తప్ప మరే విధమైన వస్తువులు పరీక్ష కేంద్రంలోకి తీసుకురావడానికి అనుమతి లేదు. సెల్ ఫోన్ లు, ఎలక్ట్రానిక్ పరికరాలు, పేజర్స్, టాబ్లెట్స్, పెన్ డ్రైవ్, బ్లూటూత్, గడియారం, గణిత టేబుల్, లాగ్ పట్టికలు, పర్స్, పరీక్ష ప్యాడ్ , నోట్ బుక్స్ లేదా విడి పేపర్లు, ఆభరణాలు(మంగళ సూత్రం, గాజులు తప్ప) హ్యాండ్ బ్యాగులు, పౌచ్ లు తీసుకొని రావద్దని వాటిని ఎట్టిపరిస్థిల్లోనూ అనుమతించేది లేదన్నారు. ఒకవేళ డౌన్ లోడ్ చేసుకున్న హాల్ టికెట్ బ్లర్ గా ఉన్న, ఫోటో సరిగ్గా కనిపించకపోయినా (3) పాస్పోర్ట్ సైజ్ ఫోటో లతో వెబ్సైట్ లో పెట్టిన ప్రోఫార్మ లో అండర్ టేకింగ్ లెటర్ పై గెజిటెడ్ అధికారి సంతకం తీసుకొని రావాల్సి ఉంటుందని తెలియజేశారు. సంబంధిత అధికారులకు సూచనలు చేస్తూ ఒకరోజు ముందుగానే అన్ని పరీక్ష కేంద్రాల పరిసరాల్లో పారిశుధ్యం చేయించాలని, తాగు నీటి సౌకర్యం, పరీక్ష కేంద్రాన్ని గుర్తించేందుకు సైన్ బోర్డ్ లు, ఫ్లెక్సీ లు ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ల ను ఆదేశించారు. పరీక్షలు నిర్వహించే సమయాల్లో 144 సెక్షన్ అమలు చేయాలని, అన్ని జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని తహశీల్దార్లను ఆదేశించారు. పరీక్షలు జరిగే రెండు రోజులు అన్ని పరీక్ష కేంద్రాల్లో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా ఉండాలని విద్యుత్ శాఖ అధికారిని ఆదేశించారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో ప్రథమ చికిత్స ఏర్పాట్లు, అవసరమైతే ఉపయోగించడానికి ఒక 108 అంబులెన్స్ సిద్ధంగా ఉంచుకోవాలని వైద్య అధికారిని ఆదేశించారు. ప్రతి విద్యార్థిని ప్రాపర్ గా చెక్ చేసే విధంగా పోలీస్ సిబ్బందిని పరీక్ష కేంద్రంలో కేటాయించాలని పోలీస్ శాఖకు సూచనలు చేశారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు సమయానికి పరీక్షా కేంద్రానికి చేరుకునే విధంగా పరీక్షా కేంద్రాల రూట్లలో ఎక్కువ సంఖ్యలో బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారిని ఆదేశించారు. పరిక్ష నిర్వహించే రోజుల్లో పరీక్షలకు సంబంధించిన ఏదైనా సమస్యలు వస్తె విద్యార్థులు లేదా ఎవరైనా కలెక్టరేట్ లోని కంట్రోల్ రూమ్ నెంబర్ 08545-233525 నెంబరును ఫోన్ చేసి సహాయం పొందవచ్చని తెలియజేశారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు, జడ్పి సీఈఓ యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, వివిధ శాఖల సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీజీ కలలు కలగానే మిగిలిపోయాయి

### విద్యార్థులు పుస్తక పఠనం అలవర్చుకోవాలి





**గోపాలపేట మేజర్న్యూస్:** ఉద్యమాలు త్యాగాల వల్ల స్వాతంత్రం సాధిస్తే విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని గాంధీజీ కన్నా కళలు కలగానే మిగిలిపోయాయని రిటైర్డ్ జిల్లా విద్యాధికారి డాక్టర్ శివార్చక విజయ్ కుమార్ అన్నారు బాబు బాటలో సత్యశోధన పాదయాత్ర అను లక్ష్యంతో అక్టోబర్ రెండున పాదయాత్ర ప్రారంభించారు అందులో భాగంగా బుధవారం గోపాల్పేటకు వచ్చారు పోలీస్ స్టేషన్ కూడలి నుండి జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు కలిసి బస్టాండ్ కేంద్రానికి వచ్చి మహాత్మా గాంధీ విగ్రహానికి ఆయన పూలమాల వేశారు వనపర్తి నుండి ప్రజా వైద్యశాల డాక్టర్ మురళీధర్ గంధం నాగరాజు పాదయాత్రలో పాల్గొన్నారు బస్టాండ్ దగ్గర ఆయన మాట్లాడుతూ బాపూజీ ఆశయాలు నాటి నుండి నేటి వరకు నిరంతరం విద్యార్థులు ఆచరించవలసిన సామాజిక విలువలు క్రమశిక్షణ బాపూజీ తన జీవితంలో ఆచరించవలసిన సత్యమేవ జయతి మానవసేవే మాధవసేవ వంటి విలువల గురించి మాట్లాడారు ముఖ్యంగా విద్యార్థుల భవిష్యత్తు కోసమే తల్లిదండ్రులు ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు విద్యార్థులు ఆడంబరాలకు పోకుండా ఉన్నంతలోనే జీవించాలని విద్యార్థులకు సూచించారు విద్యార్థులు పుస్తక పఠనం మిత భాష ఉండాలని కోరారు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు గోపాల్పేట ఉన్నత పాఠశాలలో 400 మంది పైగా విద్యార్థులను ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ సత్యం ధర్మం సామాజిక విలువలు కలిగి ఉంటేనే నిరంతరం అభివృద్ధి వారికి సాధ్యమని క్రమశిక్షణ మొక్కవోని ఆత్మస్థైర్యమునకు ఆధారమైన అంశాలు అని నేటి విద్యార్థులే రేపటి పౌరులని తలవంచి పుస్తకాల చదివితే సమాజంలో తల ఎత్తుకొని గర్వంగా జీవించగలిగే స్థాయికి ఎదుగుతారని విద్యార్థులకు ప్రేరణ కలిగించారు ఈ పాదయాత్రలో యూనివర్సిటీ డిగ్రీ ఇంటర్ పాఠశాల విద్యార్థులతో సమావేశపరిచినట్లు తెలిపారునేటికి 71 రోజు లు పాదయాత్ర జరిగిందన్నారు ఈ సందర్భంగా ప్రజా వైద్యశాల డాక్టర్ మురళీధర్ పాఠశాలలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం రమాకాంత్ రిటైర్డ్ ఉపాధ్యాయుడు సత్తార్ శాంతయ్య హైదరాబాద్ డిసిపి మధుకర్ లైన్స్ క్లబ్ నిర్వాహకులు రఘునాథ్ రెడ్డి పాల్గొన్నారు.

## అధికారాన్ని దుర్వినియోగం చేసిన మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్

### - ట్రస్ట్ కు భూములు కేటాయింపులపై మాజీ మంత్రి సమాధానం చెప్పాలి
### - టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎస్.వినోద్ కుమార్



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** మాజీమంత్రి శ్రీనివాస్ అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వంలో అధికారాన్ని దుర్వినియోగం చేశారని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎస్.వినోద్ కుమార్ ఆరోపించారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ మంత్రి తన హయాంలో అధికారాన్ని వాడుకొని అన్యాయంగా, అక్రమంగా స్థానిక ఏనుగొండ ప్రాంతంలోని బైపాస్ రోడ్డుకు సమీపంలో సర్వేనంబర్ 25 లో మీ తల్లిదండ్రుల పేరు మీద పెట్టుకున్న శాంతానారాయణగౌడ్ చారిటబుల్ ట్రస్ట్ కు భూమిని కేటాయింపులు చేసుకున్నారని ఆరోపించారు. ఈ ట్రస్ట్ ద్వారా దివ్యాంగులకు స్పోర్ట్స్ స్కూల్ పెడుతామని చెప్పి ఎకరాల భూమి కేటాయింపులు చేసుకోవడమేకాకుండా రూ.కోటి 20లక్షల నిధులను దుర్వినియోగం చేశారని విమర్శించారు. మీ కుటుంబ సభ్యులు నడుపుతున్న ట్రస్టుకు భూమిని కేటాయించుకోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. 24 గంటల్లో మాజీ మంత్రి ఎంత భూమిని కేటాయింపు చేసుకున్నారో, ఎన్ని నిధులు ఖర్చు పెట్టారో నిజనిజాలు చెప్పాలని డిమాండ్ చేశారు. జాతీయ, అంతర్జాతీయస్థాయి క్రీడాకారులు ఉంటే క్రీడల అభివృద్ధి కోసం వారికి భూమి కేటాయించడం సహజమేనని, కాని మీ కుటంబంలో ఎవరూ కూడా క్రీడాకారులు లేరని, మరి ప్రభుత్వ విధివిధానాలకు విరుద్ధంగా ఏ విధంగా భూమిని కేటాయించుకున్నారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. 'ఈ విషయంలో జిల్లా కలెక్టర్ పూర్తి విచారణ జరిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సమావేశంలో డీసీసీ మీడియాసెల్ కన్వీనర్ సీజే బెనహర్, ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ పాల్గొన్నారు.

## సినియాక్టర్ మంచు మోహన్ బాబు జర్నలిస్టులపై చేసిన దాడి సరైన విధానం కాదు

### - టి.యు.డబ్ల్యూ.జే (ఐజేయు)

**- దాడిని ఖండిస్తూ టియుడబ్ల్యూజే (ఐజేయు) ఎస్పీకి వినతిపత్రం**



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** టివి9 రిపోర్టర్ రంజిత్ పై దాడి చేసిన సినిమా హీరో మోహన్ బాబు మరియు వారి అనుచరుల పై చర్య తీసుకోవాలని టియూడబ్యూజె (ఐజెయు) నాగర్ కర్నూల్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఎస్పీ కి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం ఎస్పీ కార్యాలయం బయట యూనియన్ డివిజన్ అధ్యక్షుడు సందు యాదగిరి, సీనియర్ నాయకులు కింది కొండ మోహన్‌లు మాట్లాడుతూ హైదరాబాదులో మంగళవారం సినిమా హీరో మోహన్ బాబు, వారి అనుచరులు టీవీ9 రిపోర్టర్ రంజిత్ పై దాడి చేయడం సరైన విధానం కాదని ఖండించారు. దాడికి పాల్పడిన సినిమా హీరో మోహన్ బాబు మరియు వారి అనుచరుల పై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. మోహన్ బాబు వెంటనే తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ డివిజన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ దర్వేష్ ఖాద్రి, ఉపాధ్యక్షులు రాంప్రకాష్, సీనియర్ జర్నలిస్టులు కొండకింది మాధవరెడ్డి, పంగిడి చెరువు వెంకటస్వామి, జర్నలిస్టులు చాపల శ్రీనివాస్, బైరెడ్డి వెంకటరెడ్డి, హకీం భరత్,పురుష రాములు, మహ్మద్ పాష తదితరులు పాల్గొన్నారు.

## టీవీ9 జర్నలిస్ట్ విలేకరిపై దాడిని తీవ్రంగా ఖండించిన అచ్చంపేట ప్రెస్ క్లబ్ సభ్యులు.

**మోహన్ బాబు పై చర్యలు తీసుకోవాలని ఆర్డీఓ డిఎస్పి కి వినతి.**





**అచ్చంపేట మేజర్ న్యూస్ :** సినీ నటుడైన మంచు మోహన్ బాబు ఇంటివద్ద గత మూడు రోజులుగా జరుగుతున్న కుటుంబ గొడవల నేపథ్యంలో కవరేజ్ కోసం వెళ్ళిన టీవీ9 వీడియో జర్నలిస్ట్ పై మంగళవారం రాత్రి సినీ నటుడు మోహన్ బాబు ఆగ్రహంతో ఊగుతూ మైక్ లాక్కుని దాడి చేసి కొట్టడాన్ని అచ్చంపేట ప్రెస్ క్లబ్ తీవ్రంగా ఖండించింది. ఈ సందర్భంగా బుధవారం అయ్యప్ప మాలలో ఉన్న టీవీ9 జర్నలిస్ట్ పై దాడికి పడబడ్డ సినీ నటుడు మోహన్ బాబు పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఆర్డీవోకు, స్థానిక డిఎస్పి కి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు సంఘాల నాయకులు ప్రెస్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సినీ నటుడు మోహన్ బాబును వెంటనే అరెస్టు చేయాలి

### - ఐజ విలేకరుల సంఘం నాయకులు డిమాండ్



**ఆలంపూర్ మేజర్ న్యూస్ :** మీడియా ప్రతినిధులపై దాడి చేసిన సినీ నటుడు మోహన్ బాబును వెంటనే అరెస్ట్ చేయాలని అయిజ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పేర్కొన్నారు. బుధవారం రోజు ఐజ పట్టణ కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఎస్ఐ విజయభాస్కర్కు జర్నలిస్టులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విలేకరులపై దాడి చేసిన సినీ నటుడు మోహన్ బాబును వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించి జర్నలిస్టులకు రాష్ట్రంలో జరుగుతున్న దాడులను అరికట్టాలని వారి సందర్భంగా ఎస్సై కు తెలిపారు . మీడియా ద్వారా ప్రజాదారణ పొందిన మోహన్ బాబు మీడియాపై దాడి చేయడం అత్యంత దుర్మార్గమన్నారు. టీవీ9 ప్రతినిధి రంజిత్ కు క్షమాపణ చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రజ్యోతి విలేకరి మద్దిలేటి ప్రజాపక్షం విలేకరి రాజు టెన్ టీవీ రిపోర్టర్ ఏబీఎన్ ఛానల్ రిపోర్టర్ ఖలీల్ టీ న్యూస్ రిపోర్టర్ మొయిన్ భాష, ఆనంద్ రాజు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## వ్యవసాయ పొలంలో పశుగ్రాసం దగ్ధం



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట మండలం చందాపూర్ గ్రామానికి చెందిన రైతు ఎలిమినేటి శేఖర్ తన వ్యవసాయ పొలంలో పశువులకు నిల్వ ఉంచిన గడ్డివాము, చొప్ప, మంగళవారం గుర్తుతెలియని వ్యక్తుల తగులబెట్టడంతో గడ్డివాము దగ్ధమైంది. స్థానికుల సమాచారం ప్రకారం గడ్డివాము దగ్ధమైన వెంటనే ఫైర్ ఇంజన్ కు సమాచారం ఇవ్వడంతో ఫైర్ సిబ్బంది మరియు స్థానికులు ఘటన స్థలానికి చేరుకుని మంటలను ఆర్పారు. అప్పటికే గడ్డి పూర్తిగా అగ్నికి ఆహుతి అయింది అని దాదాపు 3 లక్షల విలువచేసే గడ్డివాము దగ్ధమైనట్లు తెలిపారు.

## ఆవేశపు మోహన్ బాబు..? జర్నలిస్టులపై ఆగడాలు ఆపాలి..!

**- జస్ట్ యూనియన్ బాలానగర్ మండల అధ్యక్షుడు వి. లక్ష్మణ్ నాయక్ డిమాండ్**

**- కుటుంబ సమస్యలు ఇంట్లో పరిష్కరించుకోవాలని సూచనలా!**

**- న్యూస్ కవరేజ్‌కి వచ్చిన మీడియా ప్రతినిధులపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం**

**- జర్నలిస్టులోకానికి సినీ నటుడు మోహన్ బాబు క్షమాపణ చెప్పాల్సిందే**

**- మోహన్ బాబు పై బాలానగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన జస్ట్ యూనియన్ సభ్యులు**



**బాలానగర్, మేజర్‌న్యూస్:** ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారిదిగా ఉంటూ సమాజంలో జరుగుతున్న సమస్యలను ఇటు ప్రభుత్వానికి అటు ప్రజల దృష్టికి తీసుకొచ్చి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న జర్నలిస్టులపై రోజురోజుకు దాడులు పెరిగిపోతున్నాయని బాలానగర్ మండల జస్ట్ యూనియన్ అధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఈ సందర్భంగా జస్ట్ యూనియన్ సభ్యులతో కలిసి లక్ష్మణ్ మాట్లాడుతూ తెలుగు పరిశ్రమ ప్రముఖ సినీ నటుడు మోహన్ బాబు ఆవేశానికి హద్దు లేకుండా పోతుందని,? జర్నలిస్టులను సైతం దుర్భాషలాడుతూ మైక్ తో దాడి చేయడానికి తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు బాలానగర్ మండల జస్ట్ యూనియన్ అధ్యక్షుడు విస్లావత్ లక్ష్మణ్ నాయక్ తెలిపారు. మంగళవారం జల్ పల్లి లో మోహన్ బాబు ఇంటి వద్ద జర్నలిస్టుల పై మోహన్ బాబు చేసిన దాడి ? ప్రజాస్వామ్యంలో మంచిది కాదని హితవు పలికారు. మీ కుటుంబ గొడవలు ఇతర ఏమైనా సమస్యలు ఉంటే ! ఇంట్లో పరిష్కరించు కోవాలి మీరు పోలీస్ స్టేషన్‌కు వచ్చారు ? కాబట్టే జర్నలిస్టు లు మీదగ్గరకు వివరణ కోసం వచ్చారని ఆయన గుర్తు చేశారు. జర్నలిస్టులు మీ వివరణ కోసం అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పడం ఇష్టం లేకుంటే సైలెంట్ గా వెళ్లిపోవాలి అంతే కానీ వారిపై దాదా గిరి ప్రదర్శిస్తూ దాడి చెయ్యడం ఏంటనీ ? ప్రశ్నించారు ఈ దాడి విషయంపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మేధావులు ప్రజాసంఘాల నాయకులు మీడియా అభిమానులు మరియు రాష్ట్రంలో ఉన్న జర్నలిస్ట్ యూనియన్‌లు అన్ని కలిసికట్టుగా దాడిని తీవ్రంగా ఖండించాలని ఆయన కోరారు, ఈ దాడి విషయంపై బుధవారం బాలానగర్ పోలీస్ స్టేషన్‌లో జస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో సినీ నటుడు మోహన్ బాబు పై చర్యలు తీసుకోవాలని ఎస్సై తిరుపాజికి ఫిర్యాదు చేశామని తెలిపారు. మోహన్ బాబు వెంటనే జర్నలిస్టులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని లేనిపక్షంలో జర్నలిస్టు సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు తీవ్రతరం చేసేందుకు కార్యచరణ రూపొందిస్తామని లక్ష్మణ్ నాయక్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ జర్నలిస్టులు మల్దే శ్రీశైలం, శేఖర్ రెడ్డి, నవీన్ కుమార్ పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై దాడి చేసిన మోహన్ బాబు పై చర్యలు తీసుకోవాలి.

**- కల్వకుర్తి జర్నలిస్టుల సంఘం ఆధ్వర్యంలో నిరసన.**

**- ఆర్డీఓ, డీఎస్పీకి ఫిర్యాదు.**



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** జర్నలిస్టులపై దాడి చేసిన సినీ నటుడు మోహన్ బాబు పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బుధవారం కల్వకుర్తి పట్టణంలోని జర్నలిస్టు సంఘం ఆధ్వర్యంలో పాలమూరు చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నిరసన వ్యక్తం చేశారు, జర్నలిస్టులు పెద్దపెట్టున మోహన్ బాబుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు, అనంతరం డిఎస్పి వెంకటేశ్వర్లు, ఆర్డిఓ కార్యాలయంలో ఏవో సునితకు ఫిర్యాదు చేశారు, ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ గత మూడు రోజులుగా సినీ నటుడు మోహన్ బాబు కుటుంబ గొడవల నేపథ్యంలో కవరేజ్ కు వెళ్లిన టీవీ9 జర్నలిస్టు రంజిత్ మరికొంతమంది జర్నలిస్టులపై దూషణలు చేస్తూ దాడి చేయడం హేయమైన చర్యని, ఇలాంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు, మోహన్ బాబు పై సుమోటో యాక్ట్ కింద కేసు నమోదు చేయాలని జర్నలిస్టులు డిమాండ్ చేశారు, దాడిలో గాయపడిన టీవీ9 రిపోర్టర్ రంజిత్ వైద్య ఖర్చులు మోహన్ బాబు భరించాలన్నారు, సమాజం పై అవగాహన ఉన్న వ్యక్తి మోహన్ బాబు ఇలాంటి దాడులకు పాల్పడడం దుర్మార్గమన్నారు, రాష్ట్రంలో ఎక్కడ మీడియాపై ఇలాంటి ఘటనలు పునారావృతం కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు, ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు కృష్ణయ్య, శ్రీధర్, పడకండి రవి, చక్రపాణి, రామ్ చందర్, చేగూరి శ్రీనివాసులు, బాలయ్య, కస్తూరి శ్రీను, రాజన్న, హాజీ, సమ్మద్, నందు, శంకర్, శ్రీశైలం, ప్రసాద్, ఫయాజ్, పాండు తదితరులు ఉన్నారు.

## సిపిఎం పార్టీ జిల్లా మూడవ మహాసభలను విజయవంతం చేయండి.




**అచ్చంపేట మేజర్ న్యూస్ :** సిపిఎం పార్టీ జిల్లా మూడవ మహాసభలు డిసెంబర్ 14, 15 తేదీలలో అచ్చంపేట పట్టణంలో జరుగుతున్నాయని ఈ మహాసభలకు రైతులు కార్మికులు యువకులు నిరుద్యోగులు, మహిళలు సిపిఎం పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్దం పర్వతాలు కోరారు. బుధవారం అచ్చంపేట పట్టణంలోని టీఎన్జీవో భవనంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దేశా నాయక్ అధ్యక్షత న జిల్లా కార్యదర్శి పర్వతాలు మాట్లాడుతూ 2021 వ సంవత్సరంలో కల్వకుర్తి పట్టణంలో జరిగిన రెండో మహాసభ నుంచి ఈ మహాసభ వరకు మూడేళ్ల కాలంలో పార్టీ చేసిన ఉద్యమాలు పోరాటాలు కృషి వాటన్నిటిని సమీక్ష చేసుకొని ఈ మహాసభ నుంచి మళ్లీ వచ్చే మహాసభ వరకు చేయాల్సిన ఉద్యమ కార్యచరణలు ఈ మహాసభలలో రూపొందించబోతున్నామని వారు అన్నారు. ప్రధానంగా అచ్చంపేట నాగర్కర్నూలు, వనపర్తి, ప్రాంతాల మీదుగా రైల్వే మార్గాన్ని ఏర్పాటు చేసే దానికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపి రైలు మార్గాన్ని ఏర్పాటు చేసే అంశం పైన మహాసభలలో చర్చించబోతున్నామని వారు అన్నారు. ఈ సభకు ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా పోలిట్ బ్యూరో, కేంద్ర కమిటీ సభ్యులు బీవీ రాఘవులు, ప్రజా ప్రజావాగ్గేయకారుడు గోరేటి వెంకన్న, సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ, సాగరు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా కార్యదర్శులు హాజరవుతున్నారని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు మల్లేష్, శంకర్ నాయక్, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు శివకుమార్, బి రాములు,నాయకులు సైదులు, సయ్యద్, మనోజ్,ఉన్నారు.

## సిపిఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

**- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ ఆర్ శ్రీనివాసులు పిలుపు**



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** ఈనెల 14 15 తేదీలలో అచ్చంపేట పట్టణంలో జరుగుతున్న సిపిఎం మూడో మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాసులుపిలుపు నిచ్చారు. బుధవారంతెలకపల్లి మండల కేంద్రంలో పార్టీ శాఖ మహాసభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూసిపిఎం పార్టీ బడుగు బలహీన వర్గాల కోసం కార్మికులు కర్షకులు ఉద్యోగులు ఉపాధ్యాయులు మహిళ విద్యార్థులు అనేక వర్గాల ప్రజల కోసం నిరంతరం ప్రజల కోసం పోరాటాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక కర్షక రైతాంగ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు నిర్వహించి కార్మికులకు వ్యతిరేకమైన అనేక చట్టాలను రద్దు చేయించిన ఘనత సిపిఎం పార్టీకి దక్కిందని తెలిపారు. అలాంటి చరిత్ర కలిగిన సిపిఎం పార్టీ జిల్లా మూడోమాసభలు ఈనెల 14 15 తేదీలలో అచ్చంపేటలోని ఘనంగా నిర్వహిస్తున్నామని 14 తారీకు నాడు వేలాది మందితో బహిరంగ సభ నిర్వహిస్తున్నామని ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా కామ్రేడ్ బివి రాఘవులు. ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న. కామ్రేడ్ జాన్ వెస్లీ కామ్రేడ్ టీ సాగర్ తో పాటు జిల్లా ముఖ్య నాయకులు జిల్లా ముఖ్య నాయకులు ప్రసంగిస్తారని తెలిపారు. ప్రతినిధుల మహాసభ ఉంటుందని ఈ మహాసభలో 20 మండలాల నుండి ప్రతినిధులు పాల్గొంటున్నారని తెలిపారు. కావున రెండు రోజులపాటు జరిగే జిల్లా మహాసభలను జిల్లా ప్రజానీకం అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గోపాసు లక్ష్మణ్. మండల కమిటీ సభ్యులు విజయ గౌడ్.హుస్సేన్. శివయ్య. అబ్బాస్. రాములు. తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి సిఎం కప్ క్రీడలకు ఎంపికైన బాలబాలికలు



**మక్తల్ మేజర్ న్యూస్ :** జిల్లా స్థాయి సిఎం కప్ క్రీడలకు సంగంబండ సోషల్ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినిలు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ చంద్రకళ, కోచ్ బి .గోపాలం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారాయణపేట జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మక్తల్ ఎంపీడీవో రమేష్ కుమార్ క్రీడల కన్వీనర్ ఆధ్వర్యంలో ఈ నెల 10న మినీ స్టేడియం గ్రౌండ్లో మక్తల్ మండల స్థాయి సీఎం కప్ పోటీలను నిర్వహించారు. బాలికల విభాగంలో సంగంబండ సోషల్ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినులు కబడ్డీ, వాలీబాల్ అథెలెటిక్స్ పోటీలలో ప్రథమ స్థానం, ఖో ఖో పోటీలలో ద్వితీయ స్థానం పొంది జిల్లా స్థాయి సీఎం కప్ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. జిల్లా స్థాయి సీఎం కప్ పోటీలకు ఎంపికైన బాలికలు నారాయణపేట జిల్లాలో ఈ నెల 16 నుండి 21 వరకు జరుగు జిల్లా స్థాయి క్రీడలలో పాల్గొంటారని వారు తెలిపారు. జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన బాలికలను, అందుకు కృషి చేసిన కోచ్ బి. గోపాలమును, పీఈటీలు వేదవతి, శ్రీలతలను ప్రిన్సిపల్ చంద్రకళ ఉపాధ్యాయ బృందం విద్యార్థులు అభినందించారు.

## ఆపదలో రక్తధానం చేసి ఆదుకున్న నారాయణపేట్ యువ శక్తి పౌండేష్ న్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్న్యూస్:** ఆపదలో రక్తదానం చేసి మహిళను ఆదుకున్న సంఘటన బుధవారం నారాయణపేటలో చోటు చేసుకుంది. నారాయణపేట జిల్లా కేంద్రం జెగీరం గ్రామానికి చెందిన లక్ష్మిరెడ్డి డెలివరీ కోసం శ్రీ క్రిష్ణ హాస్పిటల్ లో అడ్మిట్ అవడంతో ఆమెకు బ్లడ్ తక్కువగా ఉందని డాక్టర్ గాయత్రీ దేవి నిర్ధారించి వెంటనే ఓ పాజిటివ్ రక్తం ఎక్కించాలి అని కుటుంబ సభ్యులకు తెలిపారు. వారికీ బ్లడ్ ఎక్కడ దొరకపోవడంతో చివరికి యువశక్తి ఫౌండేషన్ జిల్లా ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్ ని ఆశ్రయించారు. వెంటనే స్పందించి రామ్ రెడ్డి తో రక్తదానం చేయించారు. కుటుంబ సభ్యులు రామ్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రతినిత్యం ఎంతో మంది గర్భిణీ స్త్రీలు, డెంగ్యూ,క్యాన్సర్, డయాలసిస్ లాంటి వ్యక్తులకు బ్లడ్ అవసరం ఉంటుంది కాబట్టిఆరోగ్యవంతమైన యువతీ యువకులు ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో నారాయణ పేట జిల్లా యువశక్తి ఫౌండేషన్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్మరియు రామ్ రెడ్డి పాల్గొన్నారు.

## నేటి నుంచి సమగ్ర శిక్ష ఉద్యోగులు నిరోధిక సమ్మె.



**మక్తల్ మేజర్ న్యూస్ :** పట్టణ కేంద్రంలోని విద్యాశాఖలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు నేటి నుంచి నిరవధిక సమ్మెకు వెళుతున్నట్టు మండల తహసిల్దార్ కి, విద్యాశాఖ అధికారికి వినతి పత్రాలు ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా చాలీచాలని జీతాలతో పని చేస్తున్నాం అని, గతంలో 24 రోజులు సమ్మె చేసినప్పుడు ప్రస్తుత సీఎం ప్రభుత్వం ఏర్పడిన వంద రోజులలో రెగ్యులరైజ్ చేస్తాను హామీ ఇచ్చారు. కానీ ఇప్పటివరకు హామీలు నెరవేరలేదు. కావున రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నేటి నుంచి నిరవధిక సమ్మెకు వెళ్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.ఆర్.సి, సి.ఆర్.సి కేజీబీవీ, పాఠశాలల్లో పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములు ఆక్రమిస్తుంటే అధికారులు నిద్రపోతున్నారా?

- అధికార పార్టీ అండతోనే ప్రభుత్వ భూముల ఆక్రమణ
- ప్రభుత్వ కుంటను ఆక్రమించిన అధికార పార్టీ నాయకులు
- మక్తల్ కుమ్మరి మన్ను కుంట ఆక్రమణపై విచారణ చేయాలి
- బీఎస్పీ నారాయణ పేట జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్



**మక్తల్ మేజర్ న్యూస్ :** పట్టణ కేంద్రంలోని అధికార పార్టీ నాయకులు ప్రభుత్వ కుంటలను ఆక్రమించి కబ్జాలకు పాల్పడుతున్నారని బీఎస్పీ నారాయణ పేట జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్ ఆరోపించారు. మక్తల్ పట్టణంలోని కుమ్మరి కుంట సర్వే నంబర్ 947 లో గల 3-10 గుంటల ప్రభుత్వ భూమి ఆక్రమణపై బుధవారం మక్తల్ తహసీల్దార్ కీ వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎవరి అండతో ప్రభుత్వ భూములను ఆక్రమిస్తున్నారని ప్రశ్నించారు. అధికార పార్టీ అండతో రాజకీయ నాయకులు ప్రభుత్వ భూములను, కుంటలను ఆక్రమిస్తుంటే రెవెన్యూ అధికారులకు కనీస సోయి లేదన్నారు. కోట్ల రూపాయలు విలువైన ప్రభుత్వ భూములను అక్రమంగా ఆక్రమించి నిర్మాణాలు చేసిన వ్యక్తులపై విచారణ జరిపి, సర్వే చేసి హద్దులు నిర్ధారించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బండారి చంద్రశేఖర్, మక్తల్ అసెంబ్లీ అధ్యక్షులు గువ్వల తిరుపతి, నియోజకవర్గ ఇంచార్జ్ పాలెం వెంకటయ్య, బీఎస్పీ నాయకులు రాము ముదిరాజ్, గౌతం, వెంకటయ్య, అజయ్ కుమార్, ఎర్రకృష్ణ తదితరుల పాల్గొన్నారు.

# మీడియాపై దాడులకు పాల్పడితే సహించేది లేదు

- టీయూడబ్ల్యూజేఐజేయు జిల్లా అధ్యక్షులు నారాయణరెడ్డి
- పేట జిల్లా కేంద్రంలో నిరసన ర్యాలీ - జిల్లాఎస్పీకి ఫిర్యాదు అందజేత



**నారాయణ పేట జిల్లా ప్రతి నిధి మేజర్ న్యూస్ :** సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం పాటుపడుతున్న మీడియాపై దాడులకు పాల్పడితే సహించేది లేదని టి యు డబ్ల్యూజే ఐజేయు నారాయణపేట జిల్లా అధ్యక్షులు కోయిలకొండ నారాయణరెడ్డి స్పష్టం చేశారు. సినీ నటుడు మంచు మోహన్ బాబు మీడియాపై దాడి ఘటనను తీవ్రంగా ఖండిస్తూ టీయూడబ్ల్యుజే ఐజేయు నారాయణపేట జిల్లా శాఖ తరపున బుధవారం జిల్లా కేంద్రంలో టీయూడబ్ల్యూజేయు జిందాబాద్... ఖబర్దార్ మంచి మోహన్ బాబు ఖబర్దార్.... వర్ధిల్లాలి జర్నలిస్టుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేస్తూ బైక్ ర్యాలీ నిర్వహించి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ కు మంచు మోహన్ బాబు పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు అందించారు. ఈ సందర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ మీడియాపై దాడులకు పాల్పడిన వారి పరిస్థితి గతంలో ఏమైందో ఒక్కసారి ఆలోచించుకోవాలని హెచ్చరించారు. అన్యాయాన్ని అక్రమాలను నిక్కచ్చిగా సమాజానికి తెలియజేస్తున్న మీడియాపై దాడి చేయడం సిగ్గుచేటన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా పోలీస్ యంత్రాంగం పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. జర్నలిస్టుల పరిరక్షణ సెక్షన్లను పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. రఘు గనప, నక్క శ్రీనివాస్, సంజీవ ప్రకాష్, రాజేష్, రమేష్ రాము, విష్ణువర్ధన్, శ్రీధర్, తఖీ, రమేష్ గౌడ్, వెంకట్ రాములు, ఆర్ నరసింహ, సల్మాన్, నవాజ్, మధు సూదన్, ముజాయి సిద్ధికి, యాదగిరి ప్రవీణ్ నరసింహులు, శ్రీనివాస్, బాబా, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి..




**కోస్గిమేజర్ న్యూస్:** ఈనెల 17నచలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గ్రామపంచాయతీ కార్మికులు విజయవంతం చేయాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎదిరింటీ, నర్సిములు అన్నారు.బుధవారం పోలేపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ కార్మికుల సమావేశంలో మాట్లాడారు. పంచాయతీ కార్మికులను పర్మనెంట్ చేసి, పెండింగ్ లో ఉన్న రెండు నెలల నుండి ఆరు నెలల వరకు వేతనాలను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నారాయణపేట జిల్లాలో 1000 మంది కార్మికులు పనిచేస్తున్నారు అన్నారు, గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న%ఖ% కార్మికులకు జీతాలు అందక అనేక ఇబ్బందులకు గురవుతున్నారు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కార్మికుల జీతాలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. శ్రమకు తగ్గ ఫలితం అందడం లేదని,పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద భీమా లాంటి చట్టబద్ధ హక్కులు, సౌకర్యాలు కూడా అమలు కావడం లేదని అన్నారు.పిఆర్సీ నివేదిక ప్రకారం బేసిక్ వేతనం 19000 రూపాయలు చెల్లించాలని, అప్పటివరకు జీవో నెంబర్ 60 ప్రకారం స్వీపర్లకు 15,600 రూపాయలు మిగతా సిబ్బందికి 19,500 రూపాయలు చెల్లించాలని, గ్రామపంచాయతీ కార్మికుల వేతనాల కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని, ట్రెజరరీ ల ద్వారా వేతనాలు చెల్లించాలని, పీఎఫ్, ఇఎస్ఐ, సౌకర్యాలు కల్పించాలని, జీవో నెంబర్ 51 సవరించి, మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని అన్నారు.కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో జిల్లా నాయకులు చెన్నయ్య, వెంకటయ్య, నర్సింహులు, శ్రీను, చిన్న వెంకటయ్య, నర్సింహులు, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై దాడికి నిరసనగా మఖ్తల్ లో జర్నలిస్టులు ఆందోళన



**మఖ్తల్ మేజర్ న్యూస్ :** టీవీ9 ప్రతినిధి రంజిత్ తో పాటు పలువురు జర్నలిస్టులపై సినీ నటుడు మోహన్ బాబు భౌతిక దాడికి వ్యతిరేకంగా మఖ్తల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని వివేకనంద చౌరస్తాలోని 167 జాతీయ రహదారిపై జర్నలిస్టులు నిరసన చేపట్టారు. సినీ నటుడు మోహన్ బాబు ఇంట్లో మూడు రోజుల నుండి కొనసాగుతున్న కుటుంబ కలహాలపై ప్రజలకు వివరించేందుకు వెళ్లిన పలువురు జర్నలిస్టులపై వారి చేతిలో ఉన్న మైకులను లాక్కొని జర్నలిస్టులపై భౌతికంగా దాడులకు దిగడం సరికాదని వృత్తి ధర్మాన్ని నిర్వర్తిస్తూ ఎండ, వాన అనే తేడా లేకుండా వార్తలు కవరేజ్ కు వెళ్తున్న జర్నలిస్టులపై ఇలాంటి దాడులు చేయడం మరి ముఖ్యంగా అయ్యప్ప మాల ధారణ ఉన్న ఓ జర్నలిస్టుపై పైశాచికంగా దాడి చేయడం చాలా బాధాకరమన్నారు. మీడియాపై దాడికి పాల్పడ్డ సినీ నటుడు మోహన్ బాబును వెంటనే అరెస్టు చేయాలని అదేవిధంగా జర్నలిస్టులకు క్షమాపణ చెప్పాలని పలువురు జర్నలిస్టులు డిమాండ్ చేశారు. అనంతరం ర్యాలీగా వెళ్లి తహసిల్దార్ , యస్.ఐ కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మఖ్తల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అనంత ప్రసాద్, శివశంకర్, అంజన్ ప్రసాద్, సురేందర్, అయ్యప్ప మాల ధారణ స్వాములు, తదితరులు పాల్గొన్నారు.

## కంసాన్పల్లి బూతు అధ్యక్షునిగా భీమకుల శంకర్



**ధన్వాడ మేజర్ న్యూస్ :** కంసానిపల్లి బూతు అధ్యక్షునిగా భీమక్కల శంకర్ కార్యదర్శిగా గజ్జి హనుమంతును ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కురువ మల్లయ్య మండల అధ్యక్షుడు మాకం సురేందర్ ప్రధాన కార్యదర్శి శివరాజు బి చంద్రశేఖర్ విజయ్ కుమార్ రాజు సాగర్ కురువ రాములు టి రాములు నర్సింలు సిద్ధి రాములు గౌడ్ మల్లేష్ లక్ష్మయ్య శిల్ప రాజు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా గీత జయంతి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** సమాజంలో ఆధ్యాత్మికం జ్ఞానం లౌకికంతో నడుచుకోవడానికి భగవద్గీత మార్గ దర్శకమని ప్రతిఒక్కరు భగవద్గీత పఠానాన్ని అలవర్చుకోవాలని యోగి అచ్యుత ఆశ్రమ సాధకుడు భగవద్గీత ప్రచారకులు గోవర్ధన్ శారి అన్నారు బుధవారం సద్గురు అవధూత నర్సింహా స్వామి వారి మఠం లో ఎస్పి బాలు ఫ్యాన్స్ ఆధ్వర్యంలో గీత జయంతిని వైభవంగా నిర్వహించారు అంతకుముందు శ్రీకృష్ణ పరమాత్ముని చిత్రపటానికి భగవద్గీత గ్రంథాలకు పూజనిర్వహించి గీతప్రచారకులు గోవర్ధన్ శారిని పూల మాల శాలువా తలపాగ తోస త్కరించి మిఠాయిలను పంపిణి చేశారు ఈ కార్యక్రమంలో ఎస్పి బాలు అభిమాన సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహి పాల్ రెడ్డి మఠం కమిటి ఉపాధ్యక్ష కార్యదర్శులు రామకృష్ణ కళ్యాణి బాల్ చందర్ దేవదత్త డగె సంగనర్సింహులు కిరణ్ లాండ్గే నాగరాజు అర్చకులు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలి

### - సిఐటియు జిల్లా కార్యదర్శి బాల్ రామ్



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** సీఎం కప్పు క్రీడలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న మండల స్థాయి క్రీడలను కోటకొండ గ్రామంలో బుధ వారం రోజు సిఐటియు జిల్లా కార్యదర్శి బాల్ రామ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కబడ్డీ కోకో వాలీబాల్ ఒంటి గ్రామీణ క్రీడలను ప్రభుత్వం ప్రోత్సహించడం అభినందనీయమని అన్నారు క్రీడలతోపాటు చదువులో కూడా విద్యార్థులు రాణించాలని అన్నారు నేటి బాలలే రేపటి పౌరులు అన్నట్లు ఉన్నతమైన చదువు చదివి మన గురువులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు సునీత, పిఇటి టీచర్ రమణ, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దస్తప్ప డివైఎఫ్ఐ యువజన సంఘం నేత వేపూర్ నరసింహ ఉపాధ్యాయురాలు శిరీష తదితరులు పాల్గొన్నారు.

## నేడు పోలింగ్ స్టేషన్‌ల అభ్యంతరాలపై సమావేశం : ఎంపీడీవో వెంకట్రాములు

**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** నేడు పోలింగ్ స్టేషన్ ల అభ్యంతరాలపై సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో వెంకట్రాములు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ప్రచురించిన పోలింగ్ స్టేషన్ లో అభ్యంతరాలపై, గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల అధ్యక్ష, ఉపాధ్యక్షులతో కల్వకుర్తి మండల పరిషత్ సమావేశ మందిరంలో మధ్యాహ్నం రెండు గంటలకు సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో తెలిపారు. ఈ సమావేశానికి అందరూ హాజరు కావాలని కోరారు.

## ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి మృతి

**మక్తల్ మేజర్ న్యూస్ :** ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిదిలోని కాచువార్ గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం కర్నూలు జిల్లా కోస్గి మండలంలోని పల్లెపాడు గ్రామానికి చెందిన భార్యాభర్తలైన ఈడిగి లక్ష్మి, ఈడిగి గిడ్డయ్యలు వారితోపాటు వారి గ్రామానికి చెందిన మరి కొంతమంది గత నెల క్రితం మక్తల్ మండలంలోని కాచువార్ గ్రామానికి పత్తి తీయడానికి వచ్చి ఇక్కడే గుడిసెలు వేసుకుని కూలి పనులు చేస్తున్నారు. ఈ నెల 10 న రాత్రి సమయంలో కాచ్వార్ గ్రామానికి వెళ్లి పాల ప్యాకెట్ తీసుకొని తిరిగి వారి గుడిసెల దగ్గరకు ఈడికి గిడ్డయ్య, మురళి, నాగార్జునలు ముగ్గురు కలిసి వెళ్తుండగా మార్గమధ్యలో ఎన్ హెచ్ - 167 జాతీయ రహదారిపై కాచ్ వార్ గ్రామంలో హైదరాబాద్ నుండి మక్తల్ వైపు వెళ్తున్న టి.జి 31%% 0004 గల ఆర్టీసీ బస్సు ఢీ కొట్టడంతో గిడ్డయ్య అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతుని భార్య ఈడిగి లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు మక్తల్ ఎస్ఐ భాగ్యలక్ష్మి రెడ్డి తెలిపారు.

## అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి : షి టీమ్ పోలీసులు. బాలరాజు, చెన్నయ్య



**మక్తల్ మేజర్ న్యూస్ :** మహిళలు, విద్యార్థులు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని షీ టీం పోలీసులు బాలరాజు, చెన్నయ్య తెలిపారు. బుధవారం మండల పరిధిలోని జక్లేర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పలు సామాజిక అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం పోలీసులు మాట్లాడుతూ ప్రతిరోజు స్కూలు, కళాశాలకు వచ్చే విద్యార్థులు, మహిళలు టీ సేఫ్ యాప్ ను డౌన్లోడ్ చేసుకుని ప్రయాణం చేసే సమయంలో తప్పక ఉపయోగించుకోవాలని తెలిపారు. మహిళలు, బాలికలు ఎక్కువగా తెలిసిన వారితోనే వేధింపులకు గురవుతున్నారని అలాంటి వారి పట్ల జాగ్రత్తగా ఉండి ధైర్యంగా షి టీమ్ పోలీసులకు సెల్ నెంబర్ 8712670398 కి లేదా డయల్ 100 కి సమాచారం అందించాలని అన్నారు. అలాగే విద్యార్థులు సెల్ ఫోన్ వినియోగానికి దూరంగా ఉండాలని సెల్ ఫోన్ ఉపయోగించడం వల్ల సమయం వృధా తప్ప ఎలాంటి ప్రయోజనం ఉండదని అన్నారు. సెల్ ఫోన్లలో తమ ఫోటోలను అప్లోడ్ చేస్తే వాటిని అదునుగా చూసుకుని సైబర్ నేరగాళ్లు డిపి లను అశ్లీలంగా తయారు చేసి మోసం చేస్తారని అలాంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు చదువుపై దృష్టి సాధించి సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరగాళ్లు అనేక రకాలుగా మోసాలు చేస్తున్నారని అలాంటి మోసాలకు గురికాకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు షీ టీం పోలీసులు బాలరాజు, చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

## 27న అఖిలభారత విశ్వకర్మ మహాసభ ద్వితీయ వార్షికోత్సవం జయప్రదం చేద్దాం



**నారాయణపేట మేజర్ న్యూస్:** ఈనెల 27న ది అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలే. జగన్నాథం అధ్యక్షణ హైదరాబాద్ కొత్తపేట జరగబోయే ద్వితీయ వార్షికోత్సవం జయప్రదం చేయాలని మంగళవారం జిల్లా కేంద్రంలోని మోనప్ప గుట్ట దగ్గర విశ్వకర్మ సంగం ముఖ్య నాయకుల సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా రిటైడ్ హెడ్మాస్టర్ జిల్లా జేఏసీ కన్వీనర్ వెంకటయ్య చారి మాట్లాడుతూ నారాయణపేట జిల్లా నుండి ప్రతి మండలం గ్రామం నుండి విశ్వకర్మ సంగం నాయకులు మండల నాయకులకు గౌరవ సభ్యులు కుటుంబ సమేతంగా కార్యక్రమానికి విచ్చేసి విశ్వకర్మ కుల సంఘాల అభ్యున్నతికి మరియు విశ్వకర్మల ఐక్యత వర్ధిల్లడానికి కుటుంబ సమేతంగా ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున పాల్గొని సభను విజయవంతం చేయాలని ఆ రోజు భోజన వసతి కూడా ఏర్పాటు చేయడమైనది తెలియజేశారు. ఇట్టి కార్యక్రమం లో రాజన్న చారి, నాగేంద్ర చారి, గోవింద్ చారి, శరణప్ప చారి, దేవనంద చారి, రాఘవేంద్ర చారి, శ్రీనివాస్ చారి, రాజు చారి, ఆంజనేయులు చారి, బాగ్యమ్మ , నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## భారీగా నిషేధిత పొగాకు, గుట్కా పట్టివేత : డిఎస్పి వెంకటేశ్వర్లు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** నిషేధిత గుట్కా, పొగాకు ను భారీగా పట్టి వేయడం జరిగిందని కల్వకుర్తి డి.ఎస్.పి వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం డిఎస్పి కార్యాలయం ఆవరణలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ఆదేశాల మేరకు సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగార్జున, ఎస్సై మాధవరెడ్డి హైదరాబాదు చౌరస్తాలో వాహనాలు తనిఖీ చేయడం జరిగిందని తెలిపారు, తనిఖీల్లో భాగంగా హైదరాబాద్ చౌరస్తా వైపు నుండి వస్తున్న ఒక ఆటో ట%ూా 22ా% 6310ఊ నడుపుతున్న వ్యక్తి పోలీసులను చూసి ఆటోను వెనక్కి తిప్పి వేగంగా పారిపోతుండగా పట్టుకొని డ్రైవర్ ను విచారించడం జరిగిందన్నారు, కడ్తాల్ మండలం కర్కల పహాడ్ గ్రామానికి చెందిన సిద్ది గారి నరసింహ, అదేవిధంగా యజమాని ఆమనగల్ మండల కేంద్రానికి చెందిన క్రాంతి కుమార్ గా గుర్తించినట్లు పేర్కొన్నారు, సరైన పత్రాలు, ఏమి ఉన్నాయో చెప్పకపోవడంతో ఆటోను తనిఖీ చేయడం జరిగిందని వెల్లడించారు. ఆటోలో నిషేధిత పొగాకు, గుట్కా సంబంధించిన సంచులు ఉండడంతో వాటికి ఎలాంటి బిల్లులు లేకపోవడంతో పంచుల సమక్షంలో పంచనామ నిర్వహించడం జరిగిందన్నారు, కల్వకుర్తి పట్టణంలో పలు దుకాణాలలో నిషేధిత పొగాకు, గుట్కా విక్రయిస్తున్నట్లు తెలిపారు, దాదాపు రెండు లక్షల విలువగల గుట్కా సంచులు గుర్తించినట్లు డి.ఎస్.పి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు, గుట్కా సంచులు, డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ సమావేశంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగార్జున, ఎస్సై మాధవరెడ్డి, రెండవ ఎస్సై రామచందర్ జి, సిబ్బంది చిరంజీవి, నజీర్ తదితరులు ఉన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు : ఎస్ఐ వెంకటేశ్వర్లు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని అశోక్ నగర్, యాద్గిరి రోడ్డు మార్గంలో, సత్యనారాయణ చౌరస్తా, ఓల్డ్ బస్టాండ్ దగ్గర నెంబర్ ప్లేట్లు లేని వాహనాలు, ఆర్సి,లైసెన్స్, పెండింగ్ చాలాన్స్, డ్రంక్ అండ్ డ్రైవ్, రాంగ్ రూట్లో వాహనాలు నడపడం, త్రిబుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్ మొదలగు వాటి పై నారాయణపేట పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారి పై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 04, ట్రాఫిక్ ఉల్లంఘన కేసులు 35 కేసులు18,500 రూ. జరిమానా విధించడం జరిగిందని, పెండింగ్ ఈ చాలాన్సు 61 కేసులు 12,480/- జరిమానా చెల్లించారని ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. వాహన దారులకు కౌన్సిలింగ్ ఇచ్చి త్వరలో నెంబర్ ప్లేట్స్ వేయించుకోవాలని మళ్ళీ నెంబర్ ప్లేట్ లేకుండా, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ... నారాయణపేట పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనదారులు తప్పకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్సై తెలిపారు. నెంబర్ ప్లేట్ లేని వాహనాలు నడిపె వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని, వాహనాలకు హై సెక్యూరిటీ నెంబర్ ప్లేట్లను, ప్రభుత్వం సూచించిన నెంబర్ ప్లేట్లను మాత్రమే ఉపయోగించాలని తెలిపారు. చాలా మంది దొంగతనాలు, దోపిడీలు చేయడానికి నెంబర్ ప్లేట్ లేని వాహనాలను ఉపయోగిస్తున్నారని అలాంటి వాహనాలను ఎవరు ఉపయోగించరాదని, నెంబర్ ప్లేట్లను ఇష్టమొచ్చినట్లు రాసుకోవడం, అనవసర రాతలు రాయరాదని, నెంబర్లు కనిపించకుండా చేస్తున్నారని ఈలాంటి వాటిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వాహనదారులు ప్రతి ఒక్కరూ వాహనాలకు నెంబర్ ప్లేట్స్ తప్పనిసరిగా వేసుకోవాలని తెలిపారు. అదేవిధంగా వాహనదారులు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని వాహనాల డాక్యుమెంట్స్ ఆర్సి, లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని వాహనాలను మితిమీరిన వేగంతో నడపారాదని, రాష్ డ్రైవింగ్ చేయరాదు అని, మద్యపానం సేవించి వాహనాలు నడపడరాదని తెలిపారు. మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని, త్రిబుల్ రైడింగ్ వాహనాలు నడిపించరాదు అని, ఆటలలో అధిక మొత్తంలో విద్యార్థులను, ప్యాసింజర్లను ఎక్కించుకోరాదని వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీసులకు సహకరించాలని మరియు సురక్షితంగా తమ గమ్యస్థానాలు చేరుకోవాలని ఎస్ఐ తెలిపారు.

## పోచమ్మ తల్లి దేవాలయ నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి పట్టణంలో శ్రీ మాత పోచమ్మ తల్లి దేవాలయ నిర్మాణానికి బుధవారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ దేవాలయాలలోని మానసిక ప్రశాంతత దొరుకుతుందన్నారు, ప్రతి ఒక్కరూ దైవ మార్గంలో నడవాలని సూచించారు, దేవాలయ నిర్మాణానికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ ఠాకూర్ బాలాజీ సింగ్, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, కౌన్సిలర్ గోరటి శ్రీను, వెల్దండ సింగల్ విండో వైస్ చైర్మన్ సంజీవ్ యాదవ్, ప్రముఖ పారిశ్రామికవేత్త జూలూరి రమేష్ బాబు, నాయకులు మిరియాల శ్రీనివాస్ రెడ్డి, కుడుముల చంద్రకాంత్ రెడ్డి, సురేందర్ రెడ్డి, బొమ్మ ఆంజనేయులు, పరశురాములు, పడకంటి వెంకటేష్, దున్న సురేష్, ఆలయ కమిటీ నిర్వాహకులు, కాలనీ వాసులు తదితరులు ఉన్నారు.

## ముగిసిన సామాజిక తనిఖీ ప్రజావేదిక

### - రెండు లక్షలు రికవరీ - 90 వేలు పెనాల్టీ



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండల కేంద్రంలోని బుధవారం నాడు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించినటువంటి. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం 13వ విడత. సామాజిక తనిఖీ ప్రజా వేదిక కార్యక్రమంలో భాగంగా మంగళవారం బుధవారం రెండు రోజులు సామాజిక తనిఖీలు ప్రతిగ్రామంలో నుండి నిర్వహించగా.. దేవరకద్ర మండల కేంద్రంలో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాలకు సంబంధించి సామాజిక తనిఖీలు.భాగంగా.నాలుగు కోట్ల 8 లక్షల రూపాయలు ఉపాధి హామీ పనిలో భాగంగా గ్రామాల అభివృద్ధి కోసం. వర్కు జరగగా వాటిలో. రెండు లక్షల రూపాయలు రికవరీ తేలిందని వెంటనే రికవరీ చేయాల్సి ఉందని అదేవిధంగా కొన్ని గ్రామాలలో చిన్న చిన్న పనుల.వల్ల 90 వేల రూపాయలు పెనాల్టీ విధించడం జరిగిందని జిల్లా మండల అధికారులు తెలియజేశారు. గ్రామీణ ఉపాధి హామీ పనులలో ఎవరు కూడా నిర్లక్ష్యం చేయకుండా గ్రామల అభివృద్ధి కోసం నిరంతరం పనులు చేయాలని ప్రతి ఒక్కరు కూడా గ్రామాలలోనే అందుబాటులో ఉండాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో. అడిషనల్ పిడి ముసాయిదా బేగం .ఏ పి డి శ్రీపాద. అంబుడ్స్ పర్సన్ సంతోష్ కుమార్. డివిఓ ప్రేమలత. ఎంపీడీవో శ్రీనివాసరావు .ఎంపీ ఓ శ్రీనివాసులు. ఏపీవో వెంకటేష్. ఎస్ఆర్పి బద్రు నాయక్ .టీఏలు .ఫీల్డ్ అసిస్టెంట్లు .పంచాయతీ సెక్రెటరీలు తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రీయ ఆలోచనలే ఆధారంగా జిల్లాస్థాయి విద్య వైజ్ఞానిక ప్రదర్శన

### - జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్

**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనలను రేకెత్తించి సమాజానికి ఉపయోగపడే పరిశోధనలను ఆవిష్కరించే విధంగా జిల్లా స్థాయి విద్య వైజ్ఞానిక ప్రదర్శనను డిసెంబర్ 12 13 తేదీలలో నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఏ ప్రవీణ్ కుమార్ తెలిపారు. బుధవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఫాతిమా విద్యాలయంలో సైన్స్ ఫెయిర్ నిర్వహణ కమిటీలతో ఏర్పాటుచేసిన సమావేశంలోడి ఈవో మాట్లాడారు. జిల్లా కేంద్రంలోని ఫాతిమా విద్యాలయంలో ఏర్పాటు చేస్తున్న జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రభుత్వ ప్రైవేటు ఎయిడెడ్ పాఠశాలలతో పాటు గురుకుల పాఠశాల విద్యార్థులు ఎగ్జిబిట్స్ ను ని ప్రదర్శిస్తారని డీఈవో తెలిపారు. ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జిల్లా విద్య వైజ్ఞానిక ప్రదర్శనను విజయవంతం చేయడంలో కీలక పాత్ర అని డీఈఓ అన్నారు. ప్రదర్శనకు వచ్చే విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన డీఈఓ కమిటీలను ఆదేశించారు. జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాసులు మాట్లాడుతూ కమిటీలను సమిష్టిగా సమన్వయంగా విద్య వైజ్ఞానిక ప్రదర్శనను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ పర్యవేక్షకుల శంభు ప్రసాద్ ఏఎంవో దుంకుడు శ్రీనివాస్ వివిధ కమిటీల కన్వీనర్లు సభ్యులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలనలో అభివృద్ధి చేసింది శూన్యం

### - హైడ్రా పేరుతో ప్రజలను భయబ్రాంతులను గురి చేస్తున్న ప్రభుత్వం
### - బిఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలనలో అభివృద్ధి చేసింది శూన్యమని అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే %ు% బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గువ్వల బాలరాజు విమర్శించారు. బుధవారం నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇల్లు కూల్చివేతలు అసభ్య పదజాలంతో మాటలు, ప్రశ్నించిన వారిపై దాడులు చేసిందన్నారు. నిమ్మకు నీరు ఎత్తినట్లుగా సీఎం రేవంత్ రెడ్డి పాలన చేస్తున్నారన్నారు. అచ్చంపేట నియోజకవర్గంలో మా ప్రభుత్వ హాయంలో చేసిన అభివృద్ధి తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది ఏమీ లేదని ఎద్దేవా చేశారు. అచ్చంపేట లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా ఈ ప్రాంతానికి సాగునీరు ఎప్పటి వరకు అందిస్తారని ప్రశ్నించారు. లిఫ్ట్ ఇరిగేషన్ యొక్క కాలువలు ముందు చెప్పిన మార్గం కాకుండా ప్రధానంగా టిఆర్ఎస్ కి చెందిన రైతుల కులాల మధ్యనే పోయే విధంగా రూట్ మ్యాప్ ఇవ్వడం కరెక్ట్ కాదన్నారు.అచ్చంపేట నియోజకవర్గం లోని గతంలో మన్ననూర్ ప్రధాన రహదారుల వెంబడి ఉన్న చిరు వ్యాపారాలను తొలగించి, నేడు దోమల పెంటలో చిరు వ్యాపారాలు చేసుకుంటున్న వారి సముదాయాలను పోలీసులను పెట్టి కూల్చివేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. అసలు తెలంగాణ తల్లిని మార్చాల్సిన అవసరం ఏముందనీ, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాపన చేసింది తెలంగాణ తల్లి విగ్రహం కాదు కాంగ్రెస్ తల్లి విగ్రహం అని మండిపడ్డారు.ఆరోగ్యానికి 420 హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు మను పటేల్, రమేష్ రావు, అంతటి శివ, పార్టీ నాయకులు అమీనోద్దీన్, జడ్పీటీసీ రాంబాబు నాయక్, నాయకులు శంకర్ మాదిగ, దేవ, రేణయ్య, కరుణాకర్, సోషల్ మీడియా ఇంచార్జి పిల్లి బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వే తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** జిల్లాలో అన్ని గ్రామ పంచాయతి లు, మున్సిపాలిటి లలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రారంభమైంది.బుధవారం భూత్పూర్ మండలం కొత్త మల్గర గ్రామం లో ఇందిరమ్మ ఇండ్ల సర్వే ను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తనిఖీ చేశారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే కోసం ఇందిరమ్మ ఆప్ ద్వారా సర్వేయర్ వివరాలు ఏ విధంగా చేస్తున్నారు పరిశీలించారు. ప్రజాపాలనలో భాగంగా ఇండ్ల కోసం వచ్చిన దరఖాస్తు లు ఆధార్, సెల్ ఫోన్ నెంబర్,రేషన్ కార్డ్ నెంబర్‌తోఆప్‌లో దరఖాస్తు వివరాలు కనిపిస్తాయి. సర్వే యర్ నిబంధనల మేరకు దరఖాస్తు ధారుని వివరాలు,ఇంటి స్థలం,ఇంటి లోపల, బయట ఫోటో కూడా ఆప్ లోడ్ చేయడం జరుగుతుంది. ప్రభుత్వం సాంకేతిక ను జోడించి ఇందిరమ్మ ఆప్ రూపొందించడం జరిగింది. పంచాయతీ కార్యదర్శి సర్వే చేస్తున్న విధానం రెండు ఇండ్ల లో కలెక్టర్ స్వయంగా పరిశీలించి సూచనలు చేశారు. ఈ నెలాఖరు లోగా సర్వే పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణం పి.డి .వైద్యం భాస్కర్,ఎం.పి.డి. ఓ,ఇందిరమ్మ కమిటీల సభ్యులు తదితరులు ఉన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు వేగవంతంగా పూర్తి చేయాలి - జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఇటిక్యాల మండలంలోని కొండేర్ గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ నర్సింగ రావు తో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. జిల్లా కలెక్టర్ వరి ధాన్యం కొనుగోలు తీరును పరిశీలించి తూకం వేసిన ధాన్యాన్ని త్వరితగతిన రైస్ మిల్లులకు చేరేలా కృషిచేసి వెనువెంటనే ట్యాబ్ ఎంట్రీ చేయాలని సిబ్బందికి సూచించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రానున్న ధాన్యం వివరాలను అడిగి తెలుసుకున్న కలెక్టర్, కొనుగోలు ప్రక్రియకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించారు. స్వయంగా డిజిటల్ తేమ మీటర్ ద్వారా ధాన్యం తేమ శాతాన్ని పరీక్షించి, కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం 17 తేమ శాతం రాగానే కాంటా వేసి మద్దతు ధరకు కొనుగోలు చేసి సంబంధిత మిల్లులకు తరలించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియకు సంబంధించి అన్ని వివరాలు రిజిస్టర్‌లో నమోదుతో పాటు ఆన్‌లైన్‌లోని సమాచారంతో సమానంగా ఉండేలా సరి చూడాలని ఆదేశించారు. ప్రతి కేంద్రంలో జరుగుతున్న ప్రక్రియలను నిశితంగా పరిశీలించి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అడిషనల్ డి.ఆర్.డి.ఓ కు ఆదేశించారు. ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర క్వింటాలుకు రూ.2320 కాగా, సన్నాలకు అదనంగా రూ.500 బోనస్ అందించనున్నట్లు వివరించారు. కొనుగోలు చేసిన ధాన్యం ఏ విధంగానూ నిల్వ ఉండకుండా వీలైనంత త్వరగా మిల్లులకు ఎప్పటికప్పుడు తరలించాలని అధికారులకు ఆదేశించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి స్థాయి లక్ష్యానికి అనుగుణంగా సాఫీగా సాగేలా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఆర్డివో నర్సింహులు, సంబంధిత అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

### - మున్సిపల్ కమిషనర్ సునీత



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** విద్యార్థుల భోజనం ఉన్నత నాణ్యత ప్రమాణాలతో ఏర్పాటు చేయాలని నారాయణపేట మున్సిపల్ కమిషనర్ వి.సునీత అన్నారు. బుధవారం మున్సిపల్ కమీషనర్ నారాయణపేటలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆమె తనిఖీ సమయంలో ఆమె ఆహార పదార్థాల నాణ్యతను క్షుణ్ణంగా పరిశీలించారు. పరిశుభ్రత ప్రమాణాలను అంచనా వేసి అన్ని అడ్మినిస్ట్రేటివ్ రిజిస్టర్లను సమీక్షించారు సిబ్బంది అంకితభావంతో పనిచేసినందుకు ప్రశంసించారు. కళాశాల మొత్తం నిర్వహణ పట్ల తన సంతృప్తిని వ్యక్తం చేశారు. జిల్లా మైనారిటీ అధికారి ఎంఏ రషీద్, ఆర్.ఎల్.సి కాజా బహుద్దీన్, జిల్లా కోఆర్డినేటర్ సలీం కళాశాల వంటగది, బియ్యం సరుకులు పరిశీలించారు. స్టాఫ్ రిజిస్టర్ స్టాక్ రిజిస్టర్ పరిశీలించి నాణ్యత ప్రమాణాలు పాటించాలని పరిశుభ్రతకు చర్యలు తీసుకోవాలన్నారు. మోడల్ ప్రశ్నల పరీక్ష ప్రక్రియను పరిశీలించి అధ్యాపక బృందాన్ని అభినందించారు. నీట్, జెఈఈ పరీక్షల నిర్వహణపై శ్రద్ధ చూపాలని ప్రిన్సిపాల్ ఆదేశించారు. ప్రిన్సిపాల్ జగదీష్ తదితరులు ఉన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య www.suryaa.com
లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, అడ్డాకుల, భూత్పూర్
గద్వాల జిల్లా : ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, మల్దకల్, ఇటిక్యాల, వడ్డేపల్లి, మానోపాడు
నారాయణపేట జిల్లా : నారాయణపేట ప్రతినిధి, రూరల్, ఊట్కూర్, గుండుమాల్
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757